ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 7TH DECMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 247 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 07 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 247 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సిరీస్ 2-1తో కైవసం..

- మూడో వన్డేలో భారత్ ఘన విజయం
- యశస్వి జైస్వాల్ అజేయ సెంచరీ
- రోహిత్, కోహ్లీ అర్ధ సెంచరీలతో విజృంభణ

➢ 8వ పేజీలో..



### తెలంగాణ భవితకు బాట

## గ్లోబల్ సమ్మిట్

- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్షిస్తాం
- 8న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
- మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు

హైదరాబాద్,డిసెంబరు6(అక్షరం న్యూస్)

గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు.డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటిగంటకు గ్లోబల్ సమ్మిట్‌ను

➢ మిగతా 2వ పేజిలో..

### ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి

# నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం

- కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- ప్రజలను పట్టించుకోకుండా నిరంకుశంగా కెసిఆర్ పాలన
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు
- దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం
- పేదలకు 4.50లక్షల ఇళ్లు మంజూరు చేశాం
- దేవరకొండ సభలో సిఎం రేవంత్



దేవరకొండ,డిసెంబరు6 (అక్షరం న్యూస్)

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై

➢ మిగతా 2వ పేజిలో..

## విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

- ఇక్కడి సామాజిక పరిస్థితులు వేరు కదా
- కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో కెటిఆర్ పిలుపు

హైదరాబాద్,డిసెంబరు6



ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక

➢ మిగతా 2వ పేజిలో..

## డిప్యూటీ సిఎం భట్టితో సినీ ప్రముఖుల భేటీ

### తెలంగాణ రైజింగ్‌పై చిరు,నాగ్‌లతో చర్చ

హైదరాబాద్,డిసెంబరు6(అక్షరం న్యూస్)

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో సినీ నటులు చిరంజీవి, నాగార్జునలతో పాటు పలువురు ప్రముఖులు శనివారం ప్రజాభవన్‌లో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై భట్టితో చర్చించారు. ఈ సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని వారిని భట్టి విక్రమార్క ఆహ్వానించారు. తప్పకుండా వస్తామని చిరంజీవి, నాగార్జున చెప్పినట్లు

➢ మిగతా 2వ పేజిలో..

## ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి

- ఇండిగో సంక్షోభంతో ధరలు పెంచకుండా చర్యలు
- పరిస్థితిపై పూర్తిస్థాయిలో చర్యలు: రామ్మోహన్ నాయుడు




న్యూఢిల్లీ,డిసెంబరు6 ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ పరిస్తితి ఆధారంగా సంస్థలు ధరలు పెంచితే ఊరుకోబోమని అన్నారు. విమాన టిక్కెట్ గరిష్ఠంగా రూ.18వేలు మించొద్దని ఆదేశాలు జారీ చేశారు. టికెట్ ధరలను నాలుగు కేటగిరీలుగా మంత్రిత్వ శాఖ విభిజించారు. 500 కిలోమీటర్లకు ఒక రేటు, 500 నుంచి 1000 కిలో మీటర్లకు ఒక రేటు ఉంటుందని మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇండిగో విమానాల రద్దు, ప్రయాణికుల అవస్థలపై కేంద్రమంత్రి మాట్లాడారు. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు అందరూ పాటిస్తున్నారు. ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు

➢ మిగతా 2వ పేజిలో..

## విపరీతంగా పెరిగిన విమాన టికెట్ల ధరలు

- సొమ్ము చేసుకుంటున్న విమానయాన సంస్థలు
- ధరలపై గగ్గోలు పెడుతున్న ప్రయాణికులు




న్యూఢిల్లీ,డిసెంబర్6 (అక్షరం న్యూస్)

దేశీయ విమానయాన రంగంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న గందరగోళం శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చింది. ఇండిగోకు చెందిన వందలాది విమాన సర్వీసుల రద్దు కావడంతో ఎదురైన పరిస్థితిని ఇతర విమానయాన సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రయాణికులను తీవ్రంగా దోచుకుంటున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. సాధారణ ధరల కంటే ఏకంగా 3 నుంచి 10 రెట్లు అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. అత్యవసర ప్రయాణాలు చేయాల్సిన వారికి ఇది పెనుభారంగా మారింది. ప్రధాన నగరాల మధ్య ఒక్కరోజు ప్రయాణానికి సంబంధించిన టికెట్ ధరలు ఆకాశాన్ని తాకాయి. శుక్రవారం నాటి ధరలను పరిశీలిస్తే దిల్లీ - బెంగళూరు విమాన టికెట్ ధర రూ. 1,02,000గా నమోదు కాగా.. చెన్నై - దిల్లీ మార్గంలో టికెట్ ధర రూ. 90,000కు చేరింది. అదేవిధంగా దిల్లీ - ముంబైకి ఒక టికెట్ ధర ఏకంగా రూ. 54,222 పలికింది. ఇతర విమానయాన సంస్థల టికెట్ల ధరలు కూడా రూ. 20 వేల నుంచి రూ. 40 వేల మధ్యలో కొనసాగుతున్నాయి. ముంబై - శ్రీనగర్ మార్గంలో సాధారణంగా రూ. 10 వేల లోపు ఉండే టికెట్ ధర, ఇప్పుడు రూ. 62,000కు పెరిగింది. రౌండ్ ట్రిప్ తీసుకుంటే దాదాపు రూ. 92 వేల వరకు ఉంటోంది.దిల్లీ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణించాలనుకునే వారికి కూడా అధిక ధరల సెగ తగిలింది. శనివారం నాటి ప్రయాణానికి దిల్లీ-హైదరాబాద్ ఎయిరిండియా విమాన టికెట్ ధర రూ. 33,000కు చేరుకుంది. సాధారణ రోజుల్లో ఈ మార్గంలో టికెట్ ధర కేవలం రూ. 5,000 నుంచి రూ. 7,000 మధ్య మాత్రమే ఉంటుంది. రాబోయే రోజుల్లో కూడా పరిస్థితి మెరుగుపడే సూచనలు కనిపించడం లేదు. డిసెంబర్ 7వ తేదీన దిల్లీ-చెన్నై ఎకానమీ క్లాస్‌లో కనీస టికెట్ ధర రూ. 53,000గా, దిల్లీ-హైదరాబాద్ కనీస ధర రూ. 25,000గా నమోదైంది. ఈ భారీ పెరుగుదల కారణంగా ప్రయాణాలు అత్యవసరం కానివారు తమ ప్రణాళికలను వాయిదా వేసుకుంటున్నారు.

## వివాహ వయస్సు రాకున్నా సహజీవనం చేయొచ్చు..

### రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు

రాజస్థాన్, డిసెంబర్6 (అక్షరం న్యూస్) యువతీయువకుల సహజీవనం విషయంలో రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహ వయస్సు రాకున్నా సరే యువతీయువకులు మేజర్లయితే పరస్పర ఆమోదంతో సహజీవనం చేయొచ్చని స్పష్టం చేసింది. వివాహ వయస్సు రాలేదన్న కారణంగా రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా హక్కును కాదనలేమని పేర్కొంది. ఈ మేరకు 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడి సహజీవనం కేసులో కోర్టు ఈ తీర్పు వెలువరించింది. యువకుడికి వివాహ వయస్సు రాలేదన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు తోసిపుచ్చింది. యువతి కుటుంబ సభ్యుల నుంచి హాని ఉందన్న యువకుడి ఆందోళన నేపథ్యంలో ఆ జంటకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. రాజస్థాన్ హైకోర్టులో 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడు ఓ పిటిషన్ దాఖలు చేశారు. తామిద్దరమూ పరస్పర అంగీకారంతో సహజీవనం చేస్తున్నామని అందులో పేర్కొన్నారు. అయితే, యువతి కుటుంబం దీనిని వ్యతిరేకిస్తూ తమను చంపేస్తామని బెదిరిస్తోందని, తమకు రక్షణ కల్పించాలని యువకుడు కోర్టుకు విజ్ఞప్తి చేశాడు. ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆ జంట ఆరోపించింది. ఈ జంటలో యువకుడికి వివాహ వయస్సు (21 ఏళ్లు) రాలేదని, సహజీవనం కొనసాగించేందుకు అనుమతి ఇవ్వకూడదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు విన్నవించారు.

# ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం

➢ మొదటి పేజి తరువాయి

దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం' అని సీఎం అన్నారు.

తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్ రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షల కు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయిన.. మీ కుమారుడే మీకు పెద్ద గుది బండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండ కేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,డిసెంబరు 6

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు సిఎం రేవంత్ ఘనంగా నివాళి అర్పించారు. అండేద్కర్ వర్ధంతి సందర్భంగా.. జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు.



# ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి

ఆదేశించాం. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం. ఇండిగో కచ్చితంగా సమాధానం చెప్పాల్సిందేనని అన్నాఉ. మా మంత్రిత్వశాఖ పూర్తి దృష్టి ప్రయాణికులపైనే ఉందన్నారు . ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించాం. రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. 24గంటల్లోగా అంటే ఆదివారం రాత్రి 8గంటల్లోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇండిగో సంక్షోభంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులందరికీ రేపటిలోగా డబ్బులు రిఫండ్ చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అంశం పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపడుతున్నామని హెచ్చరించారు. కేవలం ఇద్దరే ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చారు. డీజీసీఏ తరపున ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రస్తావించారు. దీనికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.

# డిప్యూటీ సిఎం భట్టితో సినీ ప్రముఖుల భేటీ

➢ మొదటి పేజి తరువాయి

తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో సినీ రంగంపై ప్రత్యేక చర్చ జరగనుంది. సినీ రంగంలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో తెలంగాణను మొదటి స్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం.. ఈ నెల 9న జరిగే సదస్సులో 'వన్ కంట్రీ - మెనీ సినిమాస్' పేరుతో ప్యానల్ డిస్కషన్స్ చేయాలని నిర్ణయించింది. ఈ చర్చలో ప్రముఖ దర్శకుడు సుకుమార్‌తో పాటు బాలీవుడ్ నటీనటులు జెనీలియా, రితేశ్ దేశ్‌ముఖ్ దంపతులు, అర్జున్ కపూర్, అనిరుధ్ రాయ్, పార్వతీ గోయెల్, అసిఫ్ అలీ, ప్రియదర్శన్‌లు పాల్గొంటారు. పలువురు నిర్మాతలు, దర్శకులు, ఓటీటీ సంస్థల ప్రతినిధులు, ఇతర సినీ ప్రముఖులు హాజరై తమ అనుభవాలను, అభిప్రాయాలను పంచుకుం టారు. ఫిల్మ్ ఇన్ తెలంగాణ పేరుతో సినిమాల నిర్మా ణం, చిత్రీకరణ లొకేషన్లు సహా సదుపాయల కల్పనపై చర్చించనున్నారు. అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్ అనేది ఒక ఎకానిమిక్ సమ్మిట్ అని వివరించారు. ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైసింగ్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ అంత కలిసి కూర్చొని విజన్ డాక్యుమెంట్ రూపొందించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని సాధించడానికి ఈ విజన్ డాక్యుమెంట్ తయారు చేశామని వెల్లడించారు. ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 1:30 నిమిషాలకు తెలంగాణ రైసింగ్ సమ్మిట్ ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌లో వివిధ దేశాల నుంచి వచ్చే ప్రముఖ ఎకానమిస్ట్‌లు ప్రసంగిస్తారని తెలిపారు.అలాగే తనతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం అనేక ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సెషన్స్ ఉంటాయని వివరించారు. ఆయా డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన కార్యక్రమాలను మంత్రులు చూసుకుంటారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌లో అనేక మంది ఎక్స్‌పర్ట్స్ పాల్గొంటారని వివరించారు. 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు క్లోసింగ్ సెర్మనీ ఉంటుందని తెలిపారు. ఈ సెర్మనీలో ఎవరెవరు పాల్గొంటారనే విషయాన్ని ఓ ప్రకటన ద్వారా మళ్లీ తెలియచేస్తామని తెలిపారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 డెలిగేట్స్ వస్తున్నారని వివరించారు. అమెరికా నుంచే 46మంది ప్రముఖులు హాజరవుతారని వెల్లడించారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌కు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. స్వయంగా అధికారులు వెళ్లి ఆఫీషియల్‌గా పిలుస్తారని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### తెలంగాణ భవితకు బాట

# గ్లోబల్ సమ్మిట్

➢ మొదటి పేజి తరువాయి

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో విమాన సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులను సమిట్‌కు ఆహ్వానించాం. ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని భావిస్తున్నాం. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ సంఖ్యలో వస్తారు. ముఖ్యఅతిథులకు సమస్య వస్తే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. ఇలాంటి సమిట్ గతంలో ఎప్పుడూ జరగలేదు' అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ అజెండా ఖరారైంది. సోమ, మంగళవారాల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా ఈ సమిట్ జరగనుంది. అంగరంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రెండ్రోజుల సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. 8, 9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని 'ఫ్యూచర్ సిటీ'లో 100 ఎకరాల విస్తీర్ణంలో సదస్సు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు హాజరు కానుండడంతో.. అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధమవుతున్నాయి. 9న సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా పాల్గొననున్నారు. క్రియేటివ్ సెషన్‌లో రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమ చోప్రా పాల్గొంటారు.

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

### ఏరియల్ సర్వే నిర్వహించిన సిఎం రేవంత్

హైదరాబాద్,డిసెంబరు6 తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం ఏరియల్ వ్యూ ద్వారా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించారు. రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 వ తేదీల్లో రైజింగ్ గ్లోబల్ సమిట్ జరగనుంది. తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంతో పాటు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో పెంచడమే లక్ష్యంగా ఈ సదస్సును తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తోంది. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటి గంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయి. మొత్తం 27 సెషన్లు ఉంటాయి. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయి. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుంది. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుంది. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుంది. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుంది. డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ ప్రారంభం అవుతుంది. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది.

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

➢ మొదటి పేజి తరువాయి

చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ సాయం చేశారని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదన్నారు.కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్ పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లుగా మారాయన్నారు.

# పథకాల లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించాలి

- **చేపల పెంపకంతో రైతులకు గణనీయమైన లాభాలు జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ/ డిసెంబర్ 06/అక్షరం న్యూస్: జిల్లాలో అమలు చేస్తున్న వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యాలు పూర్తిచేయడంలో బ్యాంకర్లు మరింత చురుకుదనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. శనివారం ఐడిఓసీ సమావేశ మందిరంలో డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశంలో ఆయన బ్యాంకర్లు, జిల్లా శాఖాధికారులతో రుణాల పురోగతిని సమీక్షించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్%-%సెప్టెంబర్ మధ్య వివిధ రంగాల్లో రుణాల విడుదల వివరాలు వెల్లడించారు. వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు 3899.28 కోట్ల లక్ష్యానికి గాను 2138.26 కోట్లు, ఎం ఎస్ ఎం ఈ రంగంలో 847.80 కోట్ల లక్ష్యానికి గాను 439.84 కోట్లు, విద్యా రుణాల్లో 6.96 కోట్లు, హౌసింగ్ లోన్లలో 10.84 కోట్లు, ఇతర రంగాల్లో 35.09 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం లక్ష్యాల్లో 53.33 శాతం సాధించినట్లు తెలిపారు. రైతుల రుణ రేన్యూవల్‌పై అవగాహన కల్పించి, వ్యవసాయ శాఖతో కలిసి బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలు, లబ్ధిదారులు సకాలంలో బ్యాంకులకు చెల్లించే విధంగా శాఖలు పర్యవేక్షించాలని సూచించారు.

జిల్లాలో మునగ సాగు విజయవంతంగా కొనసాగుతుందనీ, ఇప్పుడు రైతుల ఆర్థిక అభివృద్ధికి సమీకృత వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా తీసుకెళ్లే సమయం వచ్చిందని అన్నారు.

### చేపల పెంపకంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం

ప్రత్యేకంగా చేపల పెంపకం యూనిట్ల స్థాపనపై ఆయన వివరించి మాట్లాడుతూ

ఒక్క చేపల పెంపకం యూనిట్ స్థాపనకు సుమారు రూ.4.5 లక్షలు ఖర్చవుతుందని,

అందులో చేప పిల్లల కొనుగోలు, ఫీడ్, ట్యాంకులు,షెడ్, ఏరేషన్ పరికరాలు, నిర్వహణ సామగ్రి వంటి అంశాలు ఉంటాయని, ఆధునిక బయోఫ్లాక్ టెక్నాలజీ, పాండ్%-%బేస్డ్ మోడళ్లతో ఈ యూనిట్లు సంవత్సరం పొడవునా ఆదాయం అందిస్తాయని వివరించారు.సరైన పద్ధతుల్లో చేపల పెంపకం చేపడితే ప్రతి 90%-%120 రోజులకు ఒక చక్రం పూర్తవుతూ, రైతులకు గణనీయమైన లాభాలు పొందే అవకాశం ఉందని, పెట్టుబడి కొద్దికాలంలోనే తిరిగి వచ్చే అవకాశముందని తెలిపారు. కౌజు పిట్టల పెంపకంద్వారా నెలకు 10,000 ఆదాయం వస్తుందని, కూరగాయల సాగు వంటి యూనిట్లతో కలిపి చేపల పెంపకం చేస్తే రైతుల నెలవారీ ఆదాయం మరింత పెరగగలదని అన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో చేపల పెంపకం రైతుల జీవన ప్రమాణాలను గణనీయంగా మార్చిన ఉదాహరణలను చూపిస్తూ, మన జిల్లాలో కూడా ఇదే మోడల్ అమలుచేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా చిన్నచిన్న కారణాలతో రైతుల రుణ దరఖాస్తులను తిరస్కరించడం పట్ల కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధి కోసం రుణాల మంజూరు కీలకమని, అనవసర ఆటంకాలు కలిగిస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు బ్యాంకులు ప్రభుత్వ యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యూనిట్ల స్థాపనకు అనుమతి పొందిన దరఖాస్తులన్నీ మూడు రోజుల్లోగా మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రిజర్వ్ బ్యాంక్ అధికారి గౌతమి, ఎల్ డి ఎం రామిరెడ్డి, మెప్మా పీడీ రాజేష్, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, అన్ని బ్యాంక్ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెడికల్ బోర్డు పునరుద్ధరణకై నిరసన దీక్ష

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 06 అక్షరం న్యూస్:

సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డు రద్దు చేసే నిర్ణయాన్ని విరమించుకొని మెడికల్ బోర్డు నిర్వహించాలని శనివారం పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని లోని ఆర్జి వన్ జిఎం కార్యాలయం ముందు తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు మలిదశ తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర పతాక శీర్షికన ఉందని సింగరేణి కార్మికుల సకల జనుల సమ్మెతోనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటును ప్రకటించిందని గుర్తుచేసి కార్మికుల కుటుంబాల ఆకాంక్ష అయినా తండ్రి కొడుకుల భర్తీ అని గుర్తించి తండ్రి కొడుకుల భర్తీని 2016 లో ప్రకటించడం జరిగినది.కానీ కొన్ని సంఘాల కుట్రల వలన కోర్టులో కేసు వేసి తండ్రి కొడుకులు భర్తీని రద్దు చేయడం వల్ల ఏ విధంగానైనా సింగరేణి కార్మికుల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కార్పొరేట్ మెడికల్ బోర్డు ద్వారా కారుణ్య నియామకాలు కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ది మరియు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానిది కాని ఇప్పుడు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అదేవిధంగా సింగరేణిలో ఉన్న గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రభుత్వ సంఘం ఐఎన్టియుసి సింగరేణి యాజమాన్యం కలిసి ఈ



కార్పొరేట్ మెడికల్ బోర్డును రద్దు చేసే విధంగా పరిస్థితులు కనబడుతున్నాయి దీనిలో భాగంగానే దాదాపు సుమారు 9 నెలల్లో రెండు మెడికల్ అడ్వైజరీ బోర్డులు ఏర్పాటు చేసి జూలై బోర్డులో అయ్యర్ రెఫరెన్సు మరియు అన్ఫిట్ లో నున్న 55 మందిలో 4 రిని మరియు నవంబర్ బోర్డులో 129 మందిలో 23 మందిని అన్ఫిట్ చేయడం జరిగినది మిగతా వారందరినీ ఫిట్ చేయడం జరిగినది ఈ మెడికల్ బోర్డులో హాజరైన వారందరూ స్వతహాగా నడవలేని వారు బైపాస్ సర్జరీ అయిన వారు పక్షవాతం తో బాధపడుతున్నవారు చాలామంది సంవత్సరం రెండు సంవత్సరాల నుండి అన్ఫిట్ లో ఉన్న వారు.

ఈ విధంగా చూస్తే మెడికల్ బోర్డును ఎత్తేసే విధంగా కనబడుతుంది కాబట్టి కార్మికుల కష్టాన్ని గుర్తించి అసలు పని చేయలేని వారిని ఫిట్ చేయడం అనేది యాజమాన్యం మొండివైఖరిగా కనపడతున్నది దీనికి అనుగుణంగా గుర్తింపు సంఘం ప్రాతినిధ్య సంఘం కూడా యాజమాన్యానికి వంతపాడుతున్నట్లుగా కనపడుతున్నది దీనికి నిరసనగా గోదావరిఖని ఆర్జీ1 జియం ఆఫీస్ ముందు ఒకరోజు నిరసన దీక్ష టి బి జి కే ఎస్ అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దీనికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్, మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్, టిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి,గోపు ఐలయ్య యాదవ్ వ్యాల్ల హరీష్ రెడ్డి మరియు టీబీజీకేఎస్ యూనియన్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, జనరల్ సెక్రెటరీ, సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి గారలతో పాటు కేంద్ర ఉపాధ్యక్షులు మరియు సింగరేణి అన్ని ఏరియాల ఉపాధ్యక్షులు, సెంట్రల్ కమిటీ మెంబర్స్, ఆర్జీ 3 నుండి ఉపాధ్యక్షులు నాగవెల్లి సాంబయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి పిట్ సెక్రటరీలు గిటుకు శ్రీనివాస్ వివి గౌడ్ చిప్ప సురేష్ పూర్ణాకర్ సైన్ల సత్యనారాయణ మహిపాల్ రెడ్డి దేవ శ్రీనివాస్ గండి శ్రీనివాస్ పర్ల సుధాకర్ చందు సతీష్ జైపాల్ రెడ్డి సూర్యచందర్ రెడ్డి వెంకటేష్ మహేష్ సుద్దాల తిరుపతి సుద్దాల కుమ్మరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన పరిషత్ మాల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని జన విజ్ఞాన పరిషత్ మాల సంఘం గోదావరిఖని సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమం నిర్వాహకులు ఎరుకల లక్ష్మణరావు మాలం మధు నిర్వహణలో కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బద్దం డానియల్ పాల్గొన్నారు. అతిథులుగా ఎస్టీ ఎస్టీ ఎన్టిపిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ముక్క సుదర్శన్ గారు, ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం సింగరేణి గౌరవ సలహాదారులు పులిమోహన్, ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు దేవ్ వెంకటేశం కోల కనకయ్య పాల్గొన్నారు. వక్తలు బాబా సాహెబ్ గారి లక్ష్యం అస్పృశ్యత కుల నిర్మూలన,అతడి నినాదం బోధించు సమీకరించు సాధించు, ఆయన రాజ్యాంగ రచన ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కల్పించి హక్కుల గురించి మరియు రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలు గూర్చి కొనియాడారు అంబేద్కర్ గారి ఆశయాల కొరకు పాటుపడి అంతిమంగా రాజ్యాధికారాన్ని చేపట్టాలని ఉద్బోధించారు .ఈ కార్యక్రమంలో రామగుండం మాల సంఘ నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు, జనరల్ సెక్రెటరీ మద్రి ఐలయ్య, జన విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు జనరల్ సెక్రెటరీ జూపాక పోశం, ట్రెజరర్ నంది నరేష్, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ముక్క సుదర్శన్ , ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు దేవా వెంకటేశం, సీనియర్ నాయకులు పులిమోహన్, మాజీ కార్పొరేటర్ కత్తెరమళ్ళ రమేష్, మాజీ కార్పొరేటర్ బక్కి కిషన్, మాజీ అధ్యక్షులు పిట్టల వెంకటి, నూకల మొండి,బొమ్మక వెంకటేశ్వర్లు, మల్లెపల్లి నాగేష , కే పి కుమార్,రాజు, శ్రీకర్, పొన్నగంటి రాజయ్య, పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

- **రాజ్యాంగ పరిరక్షణకై అందరం ఏకం కావాలి.**
- **జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి.**



హుస్నాబాద్/సిద్దిపేట డిసెంబర్ 06(అక్షరం న్యూస్)

దేశంలోని ప్రజలందరి కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించాడని, పార్టీలకు అతీతంగా దళితులు, బహుజనులు, మైనారిటీలు ఏకమై రాజ్యాంగాన్ని పరిరక్షించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి పిలుపునిచ్చారు.

డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకొని శనివారం నాడు హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జనజాగృతి కళాసమితి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కార్యక్రమంను నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి నాయకులందరూ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కవి, రచయిత ముక్కెర సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి చైర్మన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ దేశంలోని పౌరులందరూ స్వేచ్ఛగా, సమానత్వంగా, నిర్భయంగా బతికేలా భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ హక్కులు కల్పించాడని అన్నారు. జీవితాంతం బడుగుల అభ్యున్నతి కోసం శ్రమించాడని తెలిపారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి, మహిళల అభివృద్ధి గురించి నిరంతరం శ్రమించాడని అన్నారు. ఆయన త్యాగాన్ని నేటితరం అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, చిత్తారి రవీందర్, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ, సరోజన, వల్లపు రాజు, ప్రజాసంఘాల నాయకులు కొయ్యడ కొమురయ్య, బత్తుల చంద్రమౌళి, వెన్న రాజు, గొర్ల ఐలేష్ యాదవ్, గడిపే కొమురయ్య, నాయకులు బంక చందు, బూరుగు కృష్ణస్వామి, గడిపే బాలు, పెరుమాండ్ల నర్సాగౌడ్, గట్టు రాములు, కైలు నాయక్, బోయిని రాజమల్లయ్య, పచ్చిమట్ల రాధ, బోయిని కమల తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ నూతన కార్యవర్గం..

- **కార్యదర్శిగా కృష్ణయ్య .. వర్కింగ్ ప్రెసిడెంట్గా సువర్ధన్ రావు**



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఐఎన్టీయూసీ అనుబంధ ఎన్టిపిసి మద్దూర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఐఎన్టీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు బాబర్ సలీం పాషా ప్రకటించారు. గత కార్యవర్గంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న వేముల కృష్ణయ్యను జనరల్ సెక్రెటరీగా నియమించారు. కొత్తగా వర్కింగ్ ప్రెసిడెంట్ గ సువార్తను రావు నియమించారు. ఈ నూతన కమిటీని శుక్రవారం బాబర్ సలీం భాష ఏటీఎం బిల్డింగ్ లోని హెచ్ఆర్ ఏజీఎం విజయ్ కుమార్ కు పరిచయం చేశారు. మొత్తం ఏడాది కాలం ఉండే కార్యవర్గాన్ని ఆయన అందజేశారు. ఈ కమిటీలో మొత్తం 45 మందికి స్థానం లభించింది.. సువర్ధన్ రావు తాటిపర్తి వర్కింగ్ ప్రెసిడెంట్గోపాల్ రావు సాంధినేని వర్కింగ్ ప్రెసిడెంట్రాములు బండా వర్కింగ్ ప్రెసిడెంట్విజయేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్హరిబాబు కొల్లపూడి వర్కింగ్ ప్రెసిడెంట్వెంకటరమణ మన వర్కింగ్ ప్రెసిడెంట్రాజేశం కాన్డి వర్కింగ్ ప్రెసిడెంట్వేముల కృష్ణయ్య జనరల్ సెక్రటరీభాస్కర్ చిట్టబొయిన అదనపు జనరల్ సెక్రటరీసత్యనారాయణ గౌడ్ ఆరేళ్ల అదనపు జనరల్ సెక్రటరీగ్యానేశ్వర్ ఝూడీ అదనపు జనరల్ సెక్రటరీనేరెల్ల రమేష్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీకుమార్ వెమల అసిస్టెంట్ జనరల్ సెక్రటరీమంజిత్ కుమార్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీనాగేశ్ కొలిపాక అసిస్టెంట్ జనరల్ సెక్రటరీవేదవర్ధన్ కొరుకొండ వెల్ఫేర్ సెక్రటరీశ్రీనివాస్ ముస్త్యాల ట్రెజరర్సత్యనారాయణ గోలలపల్లి ఆఫీస్ సెక్రటరీ / చీఫ్ వైస్ ప్రెసిడెంట్భాస్కర్ రెడ్డి ఎం చీఫ్ వైస్ ప్రెసిడెంట్రమేష్ కట్ట చీఫ్ వైస్ ప్రెసిడెంట్కిశోర్ పేగడపల్లి చీఫ్ వైస్ ప్రెసిడెంట్మల్లేశం గోశిక చీఫ్ వైస్ ప్రెసిడెంట్నరేష్ ఒబ్లిషెట్టి చీఫ్ వైస్ ప్రెసిడెంట్రాజయ్య గౌడ్ బుర్రా చీఫ్ వైస్ ప్రెసిడెంట్మల్లేశం వేముల చీఫ్ వైస్ ప్రెసిడెంట్శ్రీనివాస్ రావు బండా చీఫ్ వైస్ ప్రెసిడెంట్కుమార్ దబ్బు చీఫ్ వైస్ ప్రెసిడెంట్వెంకటేస్వర్లు తాటికొండ చీఫ్ వైస్ ప్రెసిడెంట్తిరుపతి రావు పుల్లూరి చీఫ్ వైస్ ప్రెసిడెంట్రాజేశ్వర్ రావు ఎస్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్సాయి కుమార్ కిల్లి చీఫ్ వైస్ ప్రెసిడెంట్సంపత్ రసపల్లి చీఫ్ వైస్ ప్రెసిడెంట్సంపత్ రావు పి చీఫ్ వైస్ ప్రెసిడెంట్సుబ్బా రాయుడు తణగాని వైస్ ప్రెసిడెంట్శ్రీనివాస్ ఉదెం వైస్ ప్రెసిడెంట్రాజేశం బొద్దున వైస్ ప్రెసిడెంట్శంకర్ చిలుముల వైస్ ప్రెసిడెంట్శ్రీనివాస్ దబ్బేట సెక్రటరీశ్రీనివాస్ దమ్మాల సెక్రటరీహరి వర్ధన్ ఎం సెక్రటరీరుత్తు రాజేంద్ర ప్రసాద్ సెక్రటరీశ్రీనివాస్ కరెంగుల సెక్రటరీవీరాంజనేయ స్వామి గౌడ్ పల్లె సెక్రటరీసంభు ఈశలవత్ సెక్రటరీశ్రీమతి ధనలక్ష్మి జి సెక్రటరీ (లేడీ ప్రతినిధి

## ఓటర్లను ప్రలోభపెడితే కఠిన చర్యలు

- **ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి కొత్తగూడెం డీఎస్పీ రెహేమాన్**
- **కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ డిసెంబర్ 06/ అక్షరం న్యూస్: గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కొత్తగూడెం డీఎస్పీ రెహేమాన్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చుంచుపల్లి రామాలయం నుండి బైపాస్ రోడ్డు వరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు డిఎస్పీ రెహమాన్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మద్యం, నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది కలిసి మొత్తం 100 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులంతా పాల్గొన్నారు.

# ఎన్‌టీపీసీ రామగుండం ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

69వ డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి దినోత్సవాన్ని శనివారం ఉదయం 10:30 గంటలకు డా. బి.ఆర్. అంబేద్కర్ వికాస్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టిపిసి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సామంతా గారు బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతిమకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ"డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ ప్రధాన శిల్పి. సమానత్వం, న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు,





దూరదృష్టి గల నాయకుడు, తత్వవేత్త మరియు సామాజిక సంస్కర్త" అని అన్నారు. కుల ఆధారిత వివక్ష నిర్మూలనకు, సమాన హక్కుల సాధనకు డాక్టర్ అంబేద్కర్ తన సమస్త జీవితాన్ని అంకితం చేశారన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఈ పవిత్ర దినాన ఆయన బోధనలు, న్యాయసమాజ నిర్మాణంపై ఆయన కట్టుబాటు పట్ల నివాళులు అర్పిస్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమానికి ముందు ఎన్‌టీపీసీ ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ప్రతినిధులు ఎఫ్‌సిఐ చౌక్ మరియు ఎన్‌టీపీసీ టౌన్‌షిప్ స్టేడియం వద్ద ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ జీఎం ముకుల్ రాయ్, అవిజిత్ దత్తా,మానవ వనరుల విభాగాధిపతి శ్రీ బిజోయ్ కుమార్ సిక్‌దార్, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు నవనీత రాథోడ్ లైసెన్ ఆఫీసర్ రవి సభావాత్ సౌరబ్ వర్మ బాధ అంజయ్య పోగుల స్వామి మల్లేష్



ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ బి ఎం ఎస్ కార్యదర్శి ఎన్.సాగర్ రాజు ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య ఉద్యోగులు పాల్గొన్నారు. కాగా ఉదయం ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేశారు అనంతరం టౌన్షిప్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# హెూం గార్డుల పాత్ర శాంతి భద్రతలు, ప్రజా భద్రతలలో ముఖ్యం

- హెూంగార్డ్‌ల పనితీరు మరింత ప్రశంసనీయం:పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూలి

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం







న్యూస్

హెూంగార్డుల పనితీరు బాగుందని, విధి నిర్వహణలో హెూంగార్డుల త్యాగం, బలిదానాలు మరువలేనివని, ప్రశంసనీయం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ లో శనివారం 63వ హెూంగార్డు రైసింగ్ డే వేడుకల సందర్భంగా హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్ లో హెూంగార్డ్ సిబ్బంది పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ పరేడ్ కి కమాండర్ గా హెూంగార్డ్ ఆర్ ఐ పెద్దన్న వ్యవహరించారు. పరేడ్ కి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ముఖ్య అతిథులుగా హాజరై గౌరవ వందనం స్వీకరించి తరువాత సిబ్బంది ప్రదర్శనని పరిశీలించారు.అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... హెూంగార్డుల సేవలు ప్రశంసనీయం, పనితీరు ప్రశంసనీయమని శాంతిభద్రత లు, ట్రాఫిక్,



క్రైమ్ నివారణ, కమ్యూని టీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తు అత్యవసర పరిస్థితుల్లో హెూమ్ గార్డులు చూపే అంకితభావం ప్రశంసనీయం అన్నారు.జిల్లా హెూమ్ గార్డ్ సిబ్బంది ప్రతి డ్యూటీని బాధ్యతగా నిర్వహించే వారి క్రమశిక్షణ, సేవాస్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణం అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హెూంగార్డులకు ప్రశంస పత్రాలను అందజేశారు.కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో పోలీస్ అధికారులతో కలిసి సీపీ పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు.ఈ పరేడ్ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ , స్పెషల్ బ్రాంచ్ ఏసిపి నాగేంద్ర గౌడ్, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ ఐ లు దామోదర్ శ్రీనివాస్, శేఖర్, మల్లేశం, సంపత్, ఆర్ఎస్ఐలు హెూంగార్డ్ సిబ్బంది ఏఆర్ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# జఫర్ గడ్ రూపు రేఖలు మారుస్తా

- గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం
- ఆలోచించకుండా ఓటు వేస్తే 5.ఏళ్ళు అవస్థలు పడాలి
- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి
- స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్ గడ్,డిసెంబర్ 06, అక్షరం న్యూస్: కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్ గా ఉంటేనే గ్రామ అభివృద్ధికి ఎక్కువ నిధులు వస్తాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జఫర్ గడ్ మండలం ఉప్పుగల్, జఫర్ గడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో గత ఎమ్మెల్యే ఎం చేశాడో మనందరికీ తెలుసు అని నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికి 1400 కోట్లు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. నాకు వేరే వ్యాపకాలు ఏమి లేవని ప్రతీ నిత్యం ఏ గ్రామానికి ఎం కావాలి, ఏ మండలానికి ఎం కావాలనే ఆలోచిస్తానని తెలిపారు. గీకుడు, నాకుడు లాంటి అలవాట్లు నాకు లేవని అన్నారు. గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని



తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఆలోచించకుండా ఓటు వేస్తే 5ఏళ్ళు అవస్థలు పడాల్సి వస్తుందని, ఇతర పార్టీల వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా, గ్రామానికి గోదావరి జలాలు రావాలన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.జఫర్ గడ్ రూపురేఖలు మారుస్తా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అన్నబోయిన బిక్షపతిని సర్పంచ్ గా గెలిపిస్తే జఫర్ గడ్ మండల కేంద్రం రూపురేఖలు మారుస్తానని అన్నారు. జఫర్ గడ్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా మారుస్తానని అలాగే జఫర్ గడ్ నుండి జనగామ కు నేరుగా వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. జఫర్ గడ్ కు రెండో విడతలో 100ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని అన్నారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే జఫర్ గడ్ ఆగం అవుతుందని అందుకే జఫర్ గడ్ లో కాంగ్రెస్ అభ్యర్థి సర్పంచ్ గా గెలిస్తే మరింత సమన్వయంతో పని చేయగలుగుతామని తెలిపారు.జఫర్ గడ్ లో లక్ష్మి నరసింహ స్వామి ఆలయం అభివృద్ధి చెందాలి అంటే, జఫర్ గడ్ రోడ్డు నాలుగు లైన్ల రహదారి కావాలంటే, జఫర్ గడ్ పెద్ద చెరువు రిజర్వాయర్ కావాలంటే, జనగామకు నేరుగా రోడ్డు నిర్మాణం జరగాలంటే, మొత్తంగా జఫర్ గడ్ బాగుపడాలి అంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అన్నబోయిన బిక్షపతి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసించుపెడుతా

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీగల శ్రీలత
- గ్రామ సర్పంచ్ గా కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 06 అక్షరం న్యూస్:

రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీగల శ్రీలత సదయ్య ప్రజల మద్దతు ప్రచారం లో దూసుకుపోతున్నారు. తనను గెలిపించి ఆశీర్వదించాలని ప్రతి ఇంటికి తిరిగి ఆడపడుచులకు బొట్టుపెట్టి ఓటు అభ్యర్థించారు. శనివారం తాను పుట్టి పెరిగిన 1 వ వాడలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆమె ప్రచారం నిర్వహించారు. రాజకీయ కుటుంబ నేపథ్యం ప్రజలతో ఉన్న మంచి సంబంధాల తో తన గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు..

## వార్డు సభ్యులుగా ఏకగ్రీవం దండి దివ్య అజయ్ కుమార్

కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్:బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన దండి దివ్య అజయ్ కుమార్ ని మండలంలోని 11వ వార్డు సభ్యులుగా ప్రజా ప్రతినిధులు మరియు పలువురు నాయకులు గ్రామ ప్రజలు యువకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు వార్డు మెంబర్ దివ్య అజయ్ కుమార్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని ముందుకు పోవాలి... మనాలి ఠాకూర్




జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనిలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కుటుంబం.. సమాజాభివృద్ధిలో విద్యార్థినిల పాత్ర అనే అంశంపై సెమినార్ శనివారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినిలు కుటుంబం మరియు సమాజాభివృద్ధిలో ముఖ్య భూమిక నిర్వహిస్తున్నారని అన్ని రంగాలలో మగవారికి సమానంగా స్త్రీలు పనిచేస్తున్నారని తెలిపారు విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటిని సాధించే దిశగా ప్రయత్నించాలని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇనగాల మనోహర్ మాట్లాడుతూ విద్యార్థినిలు తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మరియు జీవితంలో ఎదురయ్యే సవాలని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇనగల మనోహర్ రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతిరెడ్డి అధ్యాపకులు శ్యాం ప్రసాద్ జ్యోతి డాక్టర్ సుధా డాక్టర్ అంబికా డాక్టర్ రఘుపతి రమ్య రవీందర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై ప్రసాద్ ఎంబీఏ ఎంసీఏ ఎం కం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు సెమినార్ అనంతరం మనాలి ఠాకూర్ తిరుపతి రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగిందికళాశాలలో జరిగిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ మనోహర్ హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు అనంతరం రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత్ర మరియు స్వాతంత్ర ఉద్యమంలో అంబేద్కర్ గారు చేసిన సేవలు కొనియాడారు అణగారిన వర్గాల అభివృద్ధికై అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు ప్రతి విద్యార్థి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యనకాల మనోహర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వై ప్రసాద్ శ్యాం ప్రసాద్ డాక్టర్ సుధా డాక్టర్ అంబిక డాక్టర్ రఘుపతి రమ్య రవీందర్ జ్యోతి విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.



# హెూంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయం

- జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా 63వ హెూంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలు
- 63వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన జిల్లా ఎస్పీ
- హెూంగార్డ్ సిబ్బంది పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలి: జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 06/ అక్షరం న్యూస్: పోలీసు శాఖలో హెూంగార్డు ఆఫీసర్స్





పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కొనియాడారు. 63వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హాజరయ్యారు. ముందుగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాంతి కపోతాన్ని ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖలో భాగంగా పనిచేస్తున్న హెూంగార్డ్స్ ఆఫీసర్స్ నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. సుందరంగా అలంకరించిన వాహనంలో పరేడ్ నందు పాల్గొనీ 06 హెూమ్ గార్డ్స్ ప్లాటూన్స్ ను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హెూంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. వరదలు సంభవించినపుడు, ఎన్నికల సమయంలో మరియు రోజువారీ విధులలో హెూంగార్డ్ ఆఫీసర్స్ అంకితభావంతో సేవలందిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతాయుతమైన సేవలు అందించడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో కూడా ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా




విధులు నిర్వర్తించాలని వారికి సూచించారు. హెూంగార్డ్స్ ఆఫీసర్స్ సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. త్వరలో పదవీ విరమణ పొందుతున్న 02 మంది హెూంగార్డ్స్ ఆఫీసర్లకు, హెూంగార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో బహుమతులు సాధించిన వారికి ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. హెూమ్గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వారితో కలిసి ఎస్పీ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఆర్ఐ




నరసింహారావు, ఇతర అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అక్కడ ఏర్పాటు అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఆర్ఐలు హెూమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా హెూమ్ గార్డ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## గ్రామపంచాయతీ ఎన్నికలు-25,ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 6/అక్షరం న్యూస్ :-గ్రామపంచాయతీ ఎన్నికలు - 2025, సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచనల ప్రకారం జిల్లాలో మొదటి విడతలో ఎన్నికలు జరిగే ఐదు మండలాలు మహబూబాబాద్, గూడూరు, కేసముద్రం, నెల్లికుదురు, ఇనుగుర్తి, మండల కేంద్రాలలో మండల స్థాయి ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, సంబంధిత ఎన్నికల విభాగం మాస్టర్ ట్రైనర్స్ చే ( పి ఓ ) ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.నెల్లికుదురు మండల కేంద్రంలో జరిగిన శిక్షణ తరగతులలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మధుకర్ బాబు కూచిపూడి, హాజరై ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు సలహాలు జారీ చేశారు.గూడూరు మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో, ఎమ్మార్వో,కేసముద్రం మండల ప్రత్యేక అధికారి మధుసుదన రాజు, మహబూబాబాద్ మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం,ఇనుగుర్తి మండల ప్రత్యేక అధికారిని కృష్ణవేణి, సంబంధిత అన్ని ఎన్నికల విభాగాల అధికారులతో కలిసి స్వయంగా శిక్షణ తరగతులలో పాల్గొనీ హాజరైన ఎన్నికల విభాగం సిబ్బందికి ఎన్నికల విధి నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు పాటించవలసిన నియమ నిబంధనలపై క్లుప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమాలను అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ పర్యవేక్షించారు శిక్షణకు హాజరైన, గైహాజరైన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగాడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 06(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి మటూరి వెంకటస్వామి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొంగర అనిల్,మండల ప్రధాన కార్యదర్శి పుల్ల సదయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు మధునయ్య, మరియు బీజేపీ నాయకులు గోపు మల్లారెడ్డి, కరెంగుల నవీన్,జంగం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏ బి ఏ పి జాతీయ పి ఆర్ ఓ రవిరాజకి గోదావరిఖని లో ఘన స్వాగతం



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

శనివారం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ పి ఆర్ ఓ రవిరాజా గోదావరిఖనికి విచ్చేసిన సందర్భంగా ఏ బి ఏ పి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి, రాష్ట్ర పి ఆర్ ఓ జనగామ తిరుపతి ఘన స్వాగతం పలికారు. అనంతరం గోదావరిఖని శ్రీకోదండ రామాలయం ఆవరణలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో రవిరాజా గార్ల దంపతులను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మడి కుమారస్వామి, ఆలయ గురుస్వామి హనుమంతరావు , అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి, రాష్ట్ర పి ఆర్ ఓ జనగామ తిరుపతి, మీడియా ఇంచార్జ్ వడ్డేపల్లి దినేష్, పరసరామస్వామి , కొమరవెల్లి రాకేష్, చల్లా మణికంఠ రెడ్డి రాజు తో పాటు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం సమీపంలోన "టీ" జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించే కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం కార్పోరేషన్ అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ హాజరై,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్, కార్పోరేషన్ ఎస్సి విభాగం అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్ మాట్లాడుతూ,,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు బడుగుబలహీన వర్గాలకు ఎంతో మేలు చేయడంతో పాటు రిజర్వేషన్లను కల్పించిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దని,ఆయన రచించిన రాజ్యాంగంలోనిఆర్టికల్ 3 ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం జరిగిందని, ఎస్సి వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదింపజేయడం జరిగిందని,42% బీసీ రిజర్వేషన్ బిల్లు కొరకై పోరాటం చేస్తున్నామని,ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందజేయడం జరుగుతుందని,అదేవిధంగా ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఇక్కడి కార్మిక, కర్షక,విద్యార్థి, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారానికై నిరంతరం శ్రమిస్తున్నామని అందులో భాగంగా రామగుండంలో 1ఐ800 మెగావాట్ల విద్యుత్ కేంద్రము కాబినెట్ తీర్మానం జరిగిందని, అతి త్వరలోనే ప్రారంభం కాబోతున్నదని,పునర్విభజనలో భాగంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి మిగులు కరెంటు ఉంటూ, ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయాలనే లక్ష్యంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని ఎన్టిపిసి



సంస్థ ద్వారా ప్రారంభించారని ఆదేశాలు ఇవ్వగా అందులో గత పాలకుల నిర్లక్ష్యంతో కేవలం 2ఐ800 మెగావట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి చేయబడుతున్నదని, దేశవ్యాప్తంగా కావలసిన

విద్యుత్తులో 25% వరకు మన రామగుండంలోనే ఉత్పత్తి అవుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని,



అదేవిధంగా రామగుండంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అతి త్వరలోనే రామగుండం నియోజకవర్గం నవ నిర్మాణం జరుగబోతున్నదని ,అందుకు గాను సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు, రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు..

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, ఐటీ %ఒ% పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గార్లకు పలు విన్నపాల మేరకు 3ఐ800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రం పనులు కూడా అతి త్వరలోనే మొదలవడంతో, ఇక్కడున్న స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు,



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, బొంతల రాజేష్, మహంకాళి స్వామి,తిప్పారపు శ్రీనివాస్, ఎండీ. ముస్తఫా,గట్ల రమేష్, పాతపెల్లి ఎల్లయ్య,బాలరాజ్ కుమార్, నెలికంటి రాము,కొమ్ము వేణు, దొంత శ్రీను,కొప్పుల శంకర్,పంజా శ్రీనివాస్, మడిపెల్లి మల్లేష్,ధూళికట్ట సతీష్,నాజీమ్,కౌటం సతీష్, గడ్డం శ్రీనివాస్,కుందూరు శ్రీనివాస్ రెడ్డి, రవి యాదవ్,

సింహాచలం,దాసరి ఉమా సాంబమూర్తి, గంగ శ్రీనివాస్, మాటూరి సత్య ప్రసాద్, కోంద్ర కుమార్,జనగామ శివ,మొభీన్, అనుమ రాములు, మారుపాక శంకర్, కుంట సది, కనుకుంట్ల అశోక్, గుండేటి శంకర్, నాగబూషణం గౌడ్,బెంద్రం రాజిరెడ్డి, సమ్మెట స్వప్న, వనమాల, రవళి,ఉప్పరపల్లి లక్ష్మయ్య, గుమ్మడి రవి,భాస్కర్, విశాల్, వంగ వీరస్వామి, అంబేద్కర్ సంఘం నాయకులతో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, బస్టాండ్ ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా డా. భీం రావు అంబేద్కర్ వర్ధంతి..!





జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత, విజ్ఞాన సంపన్నుడు, భారతరత్న డా. భీం రావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు లిమచ్చ విశ్వాస్‌లి ఆధ్వర్యంలో శనివారం మహనీయుడికి నివాళు లుఅర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అథితులుగా బిజెపి రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేర్గు హన్మంత్ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ – మానవాళి ఉన్నంత వరకు అంబేద్కర్ ఆశయాలు కొనసాగుతాయి, బడుగు బలహీనవర్గాల సమాజంలో తలెత్తి బ్రతుకుతున్నారంటే, అణగారిన వర్గాలు వాళ్ల హక్కులు దక్కించుకుంటున్నారంటే అది అంబేద్కర్ గారి కృషి అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ, జిల్లా నాయకులు జక్కుల నరహరి,అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్, మండల అధ్యక్షులు భూమన్న, అపర్ణ, సీనియర్ నాయకులు జనగామ శివరాం, పంగ రవి,కండె సాగర్, బుంగ మహేష్, దళిత సంఘాల నాయకులు( రెల్లి) ధనాల ప్రకాష్, జక్కుల పద్మ, రాజ్ కుమార్ చారి, కదాసి శంకర్, సాయి పవన్, సునీల్, దిలీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి వెంకట్ రెడ్డి ఇంటింటి ప్రచారం



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 6/అక్షరం న్యూస్ :-

ప్రజాసేవే మా ధ్యేయం గ్రామ అభివృద్ధి మా లక్ష్యం, గ్రామ ప్రజలే మా దేవుళ్ళు నా ప్రత్యర్థులు ఎన్నికల ప్రచారంలో నాపై తప్పుడు ప్రచారం చేస్తూ గడిల పాలన దొరల పాలన అంటూ నాపై దుష్ప్రచారం చేస్తున్న వ్యక్తులను తీవ్రంగా ఖండిస్తూ ఇక్కడ గడిల పాలన లేదు దొరల పాలన లేదు ప్రజా పాలనే నా ధ్యేయం శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి ఆశయ సాధనలో భాగంగా వారి సాక్షిగా నా గ్రామంలో ఉన్న ప్రజలను నేను ఎప్పుడు కూడా కుల మత భేదాలతో చూడలేదు కానీ నాపై నా ప్రత్యర్థులు కావాలని వాళ్ళ రాజకీయ లబ్ధి కోసం నాపై దుష్ప్రచారం చేస్తూ ప్రజలకు తప్పుడు సంకితాలు ఇస్తున్నారు నేను ఎలాంటి వాడినో నా వ్యక్తిత్వం ఎలాంటిదో నా ఊరు ప్రజలకు తెలుసు 40 ప్రజాక్షేత్రంలో నే ఉంటున్నాను ఓటు అడిగే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది నా ఊరు ప్రజలు నన్ను ఆశీర్వదిస్తారు నాపై ఎంతోమంది తప్పుడు ప్రచారం చేసిన వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను నా ఊరు ప్రజలు అలాంటి తప్పుడు మాటలు నమ్మరు నన్ను సర్పంచి అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపిస్తారని నా ఊరు ప్రజలు నాపక్షనే ఉన్నారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను.నా గత 40 - 50 సంవత్సరాల రాజకీయ జీవితంలో నా ఊరు ప్రజలను ఎన్నడు కూడా కుల మత వేదాలతో చూడలేదు నాపై తప్పుడు దుష్ప్రచారం చేస్తున్న వ్యక్తులకు వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను ..... 40 50 సంవత్సరాలుగా గ్రామంలో ఉన్న అన్ని కులాల ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన వారి పరిష్కారం చూపుతూ ఎలాంటి పదవులకు ఆశించకుండా గ్రామ అభివృద్ధికి సహకరిస్తూ యువతను ప్రోత్సహిస్తూ గ్రామంలో ఎవరు తప్పు చేసిన తప్పును తప్పుగా మాట్లాడి ఒప్పున ఒప్పుగా మాట్లాడి నీతి న్యాయం ధర్మం కోసం , ప్రజల మధ్యన నిలబడ్డాను అందుకే నా ఎన్నికల ప్రచారంలో ఏ ఇంటికి వెళ్లిన నా గ్రామ ఆడబిడ్డలు నా అభిమానులు యువకులు నా ప్రజలందరూ కూడా నన్ను ఆదరిస్తున్నారు ప్రజా తీర్పును సగవురవంగా స్వీకరిస్తూ నా జీవిత అంతం వరకు ప్రజాక్షేత్రంలోనే ప్రజలతోనే ఉంటానని హామీ ఇస్తున్నాను. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువకులు,మహిళలు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాత బాపు సేటు చూపు సజీవం..!

- అనారోగ్యంతో మృతి చెందిన బాపు
- గోదావరిఖని లక్ష్మీ నగర్ లో 50 ఏళ్లుగా కిరాణం వ్యాపారం
- నేత్రదానం చేసిన కుటుంబం
- సేకరించిన ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్
- అభినందించిన సదాశయ ఫౌండేషన్



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌కు చెందిన సీనియర్ కిరాణా వ్యాపారి పాత బాపు సెట్(82) అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూశారు. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు మానవతా విలువలను చాటుతూ ఆయన నేత్రాలను దానం చేయడంతో, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. సుమారు 50 ఏళ్లుగా గోదావరిఖనిలో కిరాణా వ్యాపారం చేస్తూ స్థానికులతో ఆప్యాయ బంధం నెలకొల్పుకున్న బాపు సెట్ మరణంతో పరిసరాలన్నీ విషాదవాతావరణంలో మునిగాయి. సమాచారం అందుకున్న ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్, స్థానిక జీజీహెచ్ ఆస్పత్రిలో కార్నియాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. నేత్రదానానికి ముందుకొచ్చిన పెద్ద కోడలు హారిక, కొడుకులు%-%కోడళ్ళు ప్రకాశ్%-%సంతోషీ, నగేష్%-%విజయ, కూతుళ్లు%-%అల్లుళ్లు సరళ%-%సుదర్శన్, రజిని%-%విష్ణుతో పాటు మనుమలు, మనుమరాళ్లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, మారెల్లి రాజిరెడ్డి, భీష్మాచారి, కే ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, 8వ కాలనీ అధ్యక్షులు అనంతరాములు, రామన్న, చంద్రశేఖర్ తోపాటు స్థానిక వ్యాపారస్తులు అభినందించారు. బాపు సెట్ అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రునికి ఆర్థిక సహాయం



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 6/అక్షరం న్యూస్ :-

దన్న సరి గ్రామంలో పూర్వ విద్యార్థులు %ం ం ఎ%.93 94 బ్యాచ్ వారి మిత్రులు పట్ల వెంకన్న గత నెల రోజుల క్రితం అతనికి పెరాలసిస్ పక్షవాతం వచ్చి అనారోగ్య పరిస్థితులలో చిన్ననాటి మిత్రులు అందరూ కలిసి హాస్పటల్ నిమిత్తము 24 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది మరియు పట్ల వెంకన్న పరమపదించి దశదిన కర్మ కోసం మిత్రులు మళ్లీ అందరూ కలిసి 24500 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు నల్లతీగల రవి,ప్రచార కార్యదర్శి రామడుగు ధర్మచారి, కోశాధికారి వీరభద్రచారి,చిన్ననాటి మిత్రులు నీలం దుర్గేష్, కమటం స్వామి,కర్ణాకర్, వేం వీరారెడ్డి,మహేందర్,శంకర్, మేడి శ్రీనివాస్,ప్రభ రాణి తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం, తాళ్ళపూసపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

- డిసిసి అధ్యక్షురాలు డా" భూక్య ఉమా మురళి నాయక్ ,ఎమ్మెల్యే మురళి నాయక్,సమక్షంలో మాజీ సర్పంచ్ ,ఉపసర్పంచ్,వార్డు సభ్యుల చేరిక.



మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 6/అక్షరం న్యూస్:- అన్నారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,ఉపసర్పంచ్,తాళ్ళపూసపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్,బీజేపీ పార్టీలు బలపరిచిన వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిసంక్షేమ పథకాలకు ఆకర్షితులై శనివారం అన్నారం,తాళ్ళపూసపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ఆర్టిఏ కమిషన్ మెంబర్ రావుల మురళి ,పీసీసీ మెంబర్ దాసురు నాయక్,అన్నారం గ్రామానికి చెందినా సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కదిరే సురేందర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పృథ్వీ రాజ్ గ్రామస్థులు,కార్యకర్తలు పాల్గొన్నారు.







## సమ్మక్క గద్దెల పునర్నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరి వద్దనున్న సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులను శనివారం సాయంత్రం రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పనుల పురోగతిని పరిశీలించి, పనులు నాణ్యత పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్ రాజిరెడ్డి , ఆలయ కమిటీ సభ్యులు, కాంట్రాక్టర్లు, అధికారులున్నారు.

## సుల్తానాబాద్ లో నూతన అదనపు కోర్టు ప్రారంభం

- నూతన కోర్టులతో కక్షిదారులకు సౌలభ్యం.
- హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీనారాయణ అలిశెట్టి.



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 6, అక్షరం న్యూస్.

కక్షిదారుల సౌలభ్యం కోసమే నూతన కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తద్వారా సత్వర న్యాయం అందుతుందని హైకోర్టు న్యాయమూర్తి, పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి లక్ష్మినారాయణ అలిశెట్టి అన్నారు. సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో నూతనంగా మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ను శనివారం హైకోర్టు న్యాయమూర్తులు లక్ష్మీనారాయణ అలిశెట్టి, పుల్ల కార్తీక్, జే. శ్రీనివాస రావు లు ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం హైకోర్టు న్యాయమూర్తులు మాట్లాడుతూ కోర్టుల్లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు నూతన కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా నూతన కోర్టులకు జడ్జిలను నియామకం చేస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులకు న్యాయ వ్యవస్థ పై నమ్మకం కల్పించేలా న్యాయవాదులు వృత్తిలో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో విశాలమైన స్థలం ఉందని సబ్ కోర్టు, జిల్లా కోర్టును సుల్తానాబాద్ లో ఏర్పాటు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి హైకోర్టు న్యాయమూర్తులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం న్యాయమూర్తులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా జడ్జి సునీత కుంచాల, అదనపు జిల్లా జడ్జి టీ.శ్రీనివాస రావు, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్, జిల్లా లోని పలు కోర్టుల న్యాయమూర్తులు, రామగుండం సీపీ అంబరి కిషోర్ ఝా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయుని భూమయ్య, ఏపీపీ శ్యాం ప్రసాద్ రరావు, ఎజిపి దూడం ఆంజనేయులు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, న్యాయవాదులు దివాకర్ రావు , మాధూరి ఆంజనేయులు, బాలకిషన్ ప్రసాద్, శ్రీనివాసరావు, పడాల శ్రీరాములు, అకారపు సరోత్తం రెడ్డి, వొడ్నాల రవీందర్, ఆవునూరి సత్యనారాయణ, ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్ లతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పట్ల వెంకన్న కుటుంబానికి కొండా సురేష్,నర్రా అశోక్‌ల పరామర్శ



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 6/అక్షరం న్యూస్ :-కేసముద్రం మున్సిపాలిటీ దన్నసరి గ్రామానికి చెందిన పట్ల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు దన్నసరి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్ అనంతరం వారి కుటుంబానికి సురేష్ 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది. అదేవిధంగా సీనియర్ నాయకులు నర్రా అశోక్ 25 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్ల యాదగిరి,నర్రా కుటుంబరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల సుమన్,జంపాల యాకాంబరం,లింగాల ప్రవీణ్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొండేటి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అంబేద్కర్ విగ్రహాలను కూల్చి వేయించకండి

- బొంకూరి మధు
- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని పట్టణంలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు ఎన్టిపిసి రామగుండం అంతర్గాం లో గల అంబేద్కర్ విగ్రహాలను, గోదావరిఖని పట్టణంలోని జ్యోతిరావు పూలే జగ్జీవన్ రామ్ విగ్రహాలను కూల్చివేసేందుకు, సన్న హాలు చేస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం దృష్టికి వచ్చిందని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రాజ్ ఠాకూర్,. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వేసేందుకు తొలగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు శనివారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడారు,, గోదావరిఖని పట్టణంలోని కూరగాయల మార్కెట్ ముందు గల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చి వేయించిన ఎమ్మెల్యే ఆ విగ్రహాన్ని ఇప్పటికి కూడా కూరగాయల హోల్ సేల్ మార్కెట్లో ఏర్పాటు చేయించలేదన్నారు , గత కొద్ది నెలలుగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు గల డాక్టర్ బి.ఆర్ విగ్రహాన్ని కూల్చివేయడంతోపాటు, తన నియోజకవర్గ పరిధిలోని ఎన్టిపిసి రామగుండం మజీద్ టర్నింగ్, అంతర్గాం, మండలాలలోని విగ్రహాలను, గోదావరిఖని పట్టణంలోని బాబు జగ్జీవన్ రావ్, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను తొలగించేందుకు కూడా అంతర్గతంగా మేనిఫెస్టోను తయారు చేసుకొని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు,5 కొంతమంది దళిత సంఘాల్లో పనిచేస్తున్న జోకుడు నాయకులు ఇస్తున్న,తప్పుడు సమాచారంతో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులపై వారు చేస్తున్న కార్యక్రమాలపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అపార్థంచేసుకుంటున్నారని అన్నారు, గత 35 సంవత్సరాలుగా ఇలాంటి పైరవీలు వ్యక్తిగత స్వలాభం7 లేకుండా దళిత బహుజన వర్గాల సామాజిక సాంస్కృతిక విద్య రాజకీయ చైతన్యవంతం కోసం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పనిచేస్తున్నారు అన్నారు, నవభారత రాజ్యాంగ నిర్మాత దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల కూల్చివేతలు తొలగింపుల విషయంలో దళిత అణగారిన వర్గాల జాతికి ఉపయోగపడని నాయకుల మాటలను విని తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు, మీ నుండి గాని ప్రభుత్వం నుండి గాని ఇప్పటివరకు ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం వ్యక్తిగతంగా కానీ కుటుంబపరంగా కానీ ఎలాంటి లబ్ధి పొందలేదు అన్నారు, గత పాలకుల హయాంలో కూడా ప్రభుత్వం నుండి గని పాలకుల నుండి గని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం లో పనిచేస్తున్న ఏ ఒక్కరు కూడా లబ్ధి పొందలేదు అన్నారు, మీరు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు వ్యతిరేకం కాదు కానీ అభివృద్ధి పేరిట అంబేద్కర్ విగ్రహాలను కూల్చివేస్తానంటే సహించేది లేదన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘంలో పనిచేస్తున్న,ప్రతి నాయకునితో మీకు వ్యక్తిగతంగా సంబంధాలు ఉన్నాయని ఏదైనా నిర్ణయం తీసుకునేటప్పుడు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించాలన్నారు, అదేవిధంగా లింగాపూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న లేదార్ ఇండస్ట్రీ ఏర్పాటు విషయంలో కూడా కూడా దళిత యువతకు ఉపయోగపడే విధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతను జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమంలో, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు కన్వీనర్ పులి మోహన్, హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్,,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు బూడిద మహేందర్, పంజా అశోక్, గొర్రె నర్సింగరావు,, ఆకునూరి బాల అంకుష్, దుబాసి బొందయ్య, గద్దల శశిభూషణ్, పెగడపల్లి నారాయణ, బొచ్చు శంకర్ పానుగంటి రాజలింగం పోగుల రంగయ్య,, పుల్లూరు మహేందర్ శనిగరం చంద్రశేఖర్ దొమ్మటి శేఖర్,,, కరీం, నవాబ్, కాశి పాక రాజమౌళి, కలువల మహేందర్, బూడిద సమ్మయ్య, రామగిరి రమేష్,తదితరులు పాల్గొన్నారు .

# సెట్స్‌లో అడుగుపెట్టిన సమంత..



ఇటీవలే రాజ్ నిడిమోరుతో వివాహ బంధంలో అడుగుపెట్టిన సమంత రూత్ ప్రభు.. పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ అడుగుపెట్టింది. తన బ్యానర్ లో స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఫోకస్ పెట్టింది. క్రైమ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమాపై అప్పుడే అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకి కో-ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నాడు. సమంత రూత్ ప్రభు ఇటీవలే దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 1వ తేదీల తెల్లారుజామున వీరి వివాహం జరిగింది. కొత్త జీవితం ప్రారంభించిన సామ్.. కొన్ని రోజులు సినిమా షూటింగులకు బ్రేక్ తీసుకుంటుందని అభిమానులు భావించారు. అయితే సమంత పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ లో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని డైరెక్టర్ నందిని రెడ్డి సోషల్ మీడియాలో వెల్లడించింది. సమంత స్వీయ నిర్మాణంలో ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సామ్ తో పాటుగా గుల్షన్ దేవయ్య, దిగంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దసరా పండక్కి ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. తాజాగా సామ్ తిరిగి షూటింగ్‌లో జాయిన్ అయినట్లు నందిని రెడ్డి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. ఒక ఫొటోని షేర్ చేసింది. ఇంతకుముందు మహానటి కీర్తి సురేష్ కూడా ఇలానే కాళ్ల పారాణి ఆరకముందే సినిమా పనుల్లో బిజీ అయింది. మోడ్రన్ డ్రెస్సులు, మెడలో పసుపు తాడుతో 'బేబీ జాన్' మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఇప్పుడు సమంత సైతం పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే షూటింగ్ లో అడుగుపెట్టింది. తన బ్యానర్ లో రూపొందుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం సామ్ – గుల్షన్ దేవయ్య పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నట్లు సమాచారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థ ప్రారంభించి సమంత.. తొలి ప్రయత్నంగా 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్ట్ లో రాజ్ నిడిమోరు కూడా భాగం పంచుకున్నాడు. ఇప్పుడు అదే బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.2గా 'మా ఇంటి బంగారం' చిత్రం తెరకెక్కుతోంది. దీనికి రాజ్ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. 'ఓ బేబి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సమంత, నందినీ రెడ్డి కలిసి చేస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి ఏర్పడింది. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా 'మా ఇంటి బంగారం' రూపొందుతోందని ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి సీతా మీనన్, వసంత్ మరిన్‌గంటి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తున్నారు. ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సమంత ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.





# నేరాల నియంత్రణ గురించి విశ్వభారతి విద్యార్థులకు ఎన్టీపీసీ పోలీస్ అవగాహన




జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలోని విశ్వ భారతి హై స్కూల్ లో శనివారం ఎన్ టి పి సి పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి సైబర్ నేరాలు, నేరాలు ఘోరాలు, గంజాయి %డ% డయల్ 100 అనేటువంటి వివిధ రకాలైన సేవలు గురించి విశ్వభారతి లోని హై స్కూల్ విద్యార్థులకు ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీపీసీ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కిరణ్ హాజరై పిల్లలకు నేరాలపై ఒక అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు కూడా చెప్పే విధంగా పిల్లలకు సూచనలు ఇచ్చారు.ముఖ్య అతిథి ఎస్ఐ చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ బయట సొసైటీలో ఎక్కడైనా తప్పు జరిగినట్లయితే మీరు దానిని గమనించి మీరు దానిని అనుసరించకుండా పూర్తిగా వ్యతిరేకిస్తూ సంబంధిత వారికి సమాచారం ఇచ్చినట్లయితే ఆ తప్పు అంతటి తో ఆగిపోతుందని లేదా ఆ తప్పులు పెరిగి రేపు మన వరకు కూడా వస్తాయని చెప్పారు ఈ కార్యక్రమం పాఠశాల చైర్మన్ శ్రీ బండారపు యాదగిరి గౌడ్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ డయల్ 100, షి టీం %డ% నేరాలపై అవగాహన సదస్సు మా పాఠశాలను ఎంచుకొని మా పిల్లలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించినందుకు ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ కి మరియు వారి పోలీసు బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్బ%శీ%దారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ టీచర్లు మరియు హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆవిష్కరణ




పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 7 అక్షరం న్యూస్‌బీ

దేశ రక్షణ మంత్రిత్వ శాఖ ముఖ్య సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ జి సతీష్ రెడ్డి

ఈ సెంటర్ ద్వారా ఇండస్ట్రీ అకాడమిక్ రీసెర్చ్ ప్రభుత్వాన్ని అనుసంధానం చేస్తూ విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ టెక్నాలజీ పై శిక్షణను ఇచ్చి ఉద్యోగం కల్పించే దిశగా కోర్సులు నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపూనూరి శ్రీనివాస్ తెలిపారు.రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ సీఈవో నాగేందర్ గారిఅనుబంధముతో ట్రై ఇంపాక్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ని నేడు కళాశాలలో ఆవిష్కరించారు.దేశ డిఫెన్స్ మినిస్ట్రీ ముఖ్య సైంటిఫిక్ అడ్వైజర్ అయిన డాక్టర్ జి సతీష్ రెడ్డి గారు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ని ఆవిష్కరించారుఈ కార్యక్రమానికి రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ సీఈఓ నాగేందర్ గారు ఏజీఎం నాబార్డ్ ఎస్ జయప్రకాష్ గారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఉత్తర తెలంగాణలో తమ కళాశాలలో ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ కోర్సులను ప్రవేశపెడుతుండడంలో మేము ముందుగా ఉంటున్నామని తెలిపారు.కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎడవల్లి నవత గారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా తమ కళాశాలలో ఎప్పటికప్పుడు విద్యార్థులకు చదువుతోపాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్ టెక్నికల్ స్కిల్స్ నేర్పిస్తూ ప్రతి సంవత్సరం కూడాక్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహిస్తూ ఎక్కువ మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ పవన్ కుమార్ విభాధిపతులు చంద్రగిరి వంశీరాజ్ డాక్టర్ వూట్ల శ్రీధర్ బూర్ల సంతోష్ ఏ శశికాంత్శ్రీధర్ జయంత్ రెడ్డి రమేష్ రమ్య సవిత తదితరులు పాల్గొన్నారు

## ఓటీటీలోకి ధూల్ పేట్ పోలీస్ స్టేషన్



డిజిటల్ రంగంలో 100 శాతం వినోదాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతోంది ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఆహా . ఇందులో భాగంగా ఇప్పటికే ఎన్ని సూపర్‌హిట్ సినిమాలు, థ్రిల్లింగ్ సస్పెన్స్ వెబ్ సిరీస్?లను సినీ ప్రియులకు అందించింది. అలాగే అన్‌స్టాపబుల్ అంటూ టాక్‌షోలు, తెలుగు ఇండియన్ ఐడల్ సింగర్ సింగింగ్ షోలను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసింది. ఎన్నో సూపర్ హిట్ సినిమాలు అదిరిపోయే వెబ్ సిరీస్ లను అందించింది ఆహా. ఇక ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది. ఆహాలో ఇప్పటికే ఎన్నో రకాల వెబ్ సిరీస్ టాప్ లో దూసుకుపోతున్నాయి. తాజాగా ఓ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ అందుబాటులోకి వచ్చింది.ఆ సిరీస్ మరేదో కాదు ధూల్ పేట్ పోలీస్ స్టేషన్. ఇప్పటికే ఈ సిరీస్ నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్ సిరీస్ పై అభిమానుల్లో ఆసక్తి పెంచేశాయి. నేటి నుంచి ఈ సిరీస్ ప్రేక్షకులకు ఆహాలో అందుబాటులోకి వచ్చింది. ఇంట్రెస్టింగ్ స్టోరీతో ఈ సిరీస్ తెరకెక్కిందని అంటున్నారు.తమిళ యాక్టర్స్ అశ్విన్, శ్రీతు కృష్ణన్, గురు ఈ సిరీస్‌లో ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ కు జస్విని దర్శకత్వం వహించారు. ఆసక్తికరమైన ఈ ఇన్వెస్టిగే టివ్ థ్రిల్లర్ సిరీస్.. ఈ శుక్రవారం( నేటి నుంచి) తెలుగు, తమిళంలో ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. అలానే ప్రతి శుక్రవారం రాత్రి 7 గంటలకు కొత్త ఎపిసోడ్ రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో నేడు ( శుక్రవారం) ఓ ఎపిసోడ్ ను రిలీజ్ చేశారు. ఇక ధూల్ పేట్ అనే ఊరిలో ఓ రోజు రాత్రి మూడు హత్యలు జరుగుతాయి. వీటిని దర్యాప్తు చేసేందుకు ఓ ఏసీపీని అపాయింట్ చేస్తారు. అతను నేరస్థులను పట్టుకోలేకపోతాడు. దీంతో మరో ఏసీపీని కూడా కేసుని దర్యాప్తు చేసేందుకు నియమిస్తారు. తర్వాత ఏమైంది? అసలు ఆ హత్యలు చేసింది ఎవరు.? ఎందుకు అనేది సిరీస్ లో చూడాల్సిందే..

# థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం



టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన అంశం అఖండ 2 విడుదల వాయిదా. మరికొన్ని గంటల్లో సినిమా థియేటర్లలోకి విడుదల కాబోతుండగా వాయిదా పడటం అందరికీ షాక్ ఇచ్చింది. నందమూరి అభిమానులు దీనిపై తీవ్రమైన అసంతృప్తిని సోషల్ మీడియాలో వ్యక్తం చేస్తున్నారు. 'ఇంత పెద్ద ప్రాజెక్ట్.. ఇంత పెద్ద స్టార్ హీరో సినిమా.. ఎలాంటి ప్లానింగ్ లేకుండా ఇలాంటి తప్పులు ఎలా జరుగుతాయి?'అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో అఖండ 2 నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ కీలక ప్రకటన చేసింది. బాలకృష్ణ-బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'అఖండ తాండవం' కోసం తెలుగు ప్రేక్షకులతో పాటు నార్త్ ఇండియా ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా, ఆది పినిశెట్టి విలన్‌గా నటించిన ఈ సినిమా డిసెంబర్ 4న ప్రీమియర్ షోలతో ప్రారంభమై, డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సింది. అయితే విడుదలకు కొన్ని గంటల ముందు అనుకోని పరిణామాలు చోటుచేసుకోవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అభిమానుల అంచనాలు, థియేటర్లలో ఏర్పాట్లు, బుకింగ్స్ అన్ని సిద్ధంగా ఉన్నా చివరి నిమిషంలో రిలీజ్‌పై సందిగ్ధత నెలకొనడంతో అందరూ నిరాశ చెందారు. అఖండ 2 తాండవం నిర్మించిన 14 రీల్స్ ప్లస్ సంస్థకు, హీరోస్ ఇంటర్నేషనల్ అనే సంస్థకు మధ్య ఉన్న పాత ఆర్థిక ఒప్పందాలు ప్రధాన వివాదంగా మారాయి. ఈ ఫైనాన్షియల్ అగ్రిమెంట్లపై తొలుత అంతర్గత చర్చలు జరిగినా, వివాదం పరిష్కారం కాకపోవడంతో హీరోస్ ఇంటర్నేషనల్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దాంతో కోర్టు సినిమా విడుదలపై స్టే విధించగా, ఇప్పటికే సిద్ధమైన దేశవ్యాప్తంగా ఉన్న షోలు, ఓవర్సీస్ స్క్రీనింగ్స్ అన్నీ నిలిచిపోయాయి. ఇండస్ట్రీ పరంగా, ప్రేక్షకులపరంగా ఇది చాలా అరుదుగా జరిగే పరిస్థితి. ముఖ్యంగా బాలకృష్ణలాంటి అగ్ర హీరో సినిమా పూర్తి స్థాయిలో ఆగిపోవడం ఇండస్ట్రీలో పెద్ద చర్చగా మారింది. అఖండ 2 విడుదలపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ఓ కీలక ప్రకటనను విడుదల చేసింది. 'అఖండ 2ని థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం. కానీ కొన్నిసార్లు ఊహించని పరిస్థితులు ఎదురవుతాయి. అందువల్ల సినిమా ఈరోజు విడుదల చేయడం సాధ్యం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు క్షమాపణలు తెలియజేస్తున్నాం. ఈ పరిస్థితుల్లో కూడా మాకు తోడుగా నిలిచిన బాలకృష్ణ గారికి, దర్శకుడు బోయపాటి శ్రీనుకు కృతజ్ఞతలు. అఖండ 2 ఎప్పుడెప్పుడు వచ్చినా బ్లాక్‌బస్టర్ అవడం ఖాయం. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం" అని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో అఖండ 2 మేకర్స్ సోషల్ మీడియాలో ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన రావడంతో అభిమానుల్లో మరోసారి కన్ఫ్యూజన్ మొదలైంది.



ఈ పరిణామాలతో బాలయ్య అభిమా నుల్లో తీవ్ర అసహనం నెలకొంది. సినిమా విడుదల వాయిదా పడటంతో వారికి తీవ్ర నిరాశను కలిగించింది. సోషల్ మీడియాలో నిర్మాతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు అందరి దృష్టి కొత్త రిలీజ్ డేట్‌పై ఉంది. అఖండ 2 ఇప్పటికే ఎన్నోసారి వాయిదా పడటంతో అభిమానుల్లో నిరాశ నెలకొంది. అఖండ 2 సినిమా ఎప్పుడు విడుదల అవుతుంది? చాలా మంది భావిస్తున్నట్లుగా ఈ సినిమా సంక్రాంతి రేసులోకి తీసుకువస్తారా? లేక మరింత ఆలస్యం చేస్తారా? అన్నది త్వరలోనే తెలుస్తుంది.

## ఇండిగో తప్పిదంతో బీసీసీకి చిక్కులు

దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో ఇప్పటివరకు 1000 కంటే ఎక్కువ విమానాలను రద్దు చేసింది. దీని కారణంగా దేశవ్యాప్తంగా వివిధ విమానాశ్రయాల్లో ప్రయాణికులు చిక్కుకుపోయారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేశంలోని ప్రతి విమానాశ్రయంలో ప్రయాణికుల ఆగ్రహం కనిపిస్తోంది. ఈ సంక్షోభంలోకి ఇప్పుడు భారత క్రికెట్ నియంత్రణ మండలి కూడా చిక్కుకుంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ మ్యాచ్‌లు ఇండోర్‌లో ఆడాల్సి ఉంది. అయితే ఇండిగో విమానయాన సంక్షోభం, ప్రయాణ సమస్యల కారణంగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి మొత్తం వేదికను మార్చడానికి కఠినమైన నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. హోల్కర్ క్రికెట్ స్టేడియం, ఎమరాల్డ్ హైస్కూల్ మైదానంలో జరగాల్సిన ఈ మ్యాచ్‌లు ఇప్పుడు పూర్తిగా పూణెలికు మార్చారు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ చివరి 12 మ్యాచ్‌లు, సూపర్ లీగ్గ ÷నైల్ మ్యాచ్ డిసెంబర్ 12 నుంచి 18 వరకు ఇండోర్‌లో జరగాల్సి ఉంది. కానీ ఇండిగో విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడటంతో ప్రయాణ వ్యవస్థ దెబ్బతింది. మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ రోహిత్ పండిట్ ఈ పరిస్థితిని ముందే తెలియజేశారు. ఆ తర్వాత అన్ని స్మాట్ మ్యాచ్‌లను పూణెళికు మార్చాలని నిర్ణయించింది. ఈ మార్పు కారణంగా జట్లు, సహాయక సిబ్బంది. అధికారులకు కొత్త ప్రయాణ ప్రణాళికను రూపొందించాల్సి ఉంటుంది. అయితే, వేదిక లభ్యత, ప్రయాణంలో తక్కువ అడ్డంకులు ఉన్నందున పూణెళి అత్యంత అనుకూలమైన ఎంపికగా మారింది. వేదిక మారిన తర్వాత అనేక లాజిస్టిక్ సమస్యలను ఎదుర్కొంటోంది. అహ్మదాబాద్, కోల్‌కతా, లక్నో, హైదరాబాద్ వంటి నాలుగు గ్రూప్-స్టేజ్ నగరాల నుంచి ఆటగాళ్ళు, కోచ్‌లు, అంపైర్లు, అధికారులను పూణెళికు తీసుకురావాలి. అదే సమయంలో, దేశంలో ఇతర దేశీయ పోటీలు కూడా జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో మహిళల అండర్-23 టీ20 ట్రోఫీ, పురుషుల అండర్-19 కూచ్ బిహార్ ట్రోఫీ. ఈ పోటీల కోసం జట్లు, అధికారుల నిరంతర ప్రయాణం అవసరం. ఇండిగో సంక్షోభం కొనసాగితే, ఎనిమిది జట్లతోపాటు అంపైర్లు, అధికారులను సకాలంలో పూణెళికు చేర్చడం ఒక పెద్ద సవాలుగా మారుతుంది.

# సిరీస్ 2-1తో కైవసం..

- మూడో వన్డేలో భారత్ ఘన విజయం
- యశస్వి జైస్వాల్ అజేయ సెంచరీ
- రోహిత్, కోహ్లీ అర్ధ సెంచరీలతో విజృంభణ

సాగరతీర నగరం విశాఖపట్నంలో భారత్ విజయబావుట ఎగురవేసింది. స్వదేశంలో టెస్టు సిరీస్ ఓటమితో ఘోరమైన అపప్రదను మూటగట్టుకున్న టీమ్‌ఇండియా వన్డే సిరీస్ విజయంతో అభిమానులకు ఊరట కల్పించింది. గెలిస్తే గానీ పరువు నిలబెట్టుకోలేని పరిస్థితుల్లో బరిలోకి దిగిన భారత్ నిర్ణయాత్మక మూడో వన్డేలో దక్షిణాఫ్రికాపై భారీ విజయాన్నందుకుంది. కుల్దీప్‌యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ నాలుగు వికెట్ల విజృంభణతో సాధారణ స్కోరుకు పరిమితమైన సఫారీలు..టీమ్‌ఇండియాను కట్టడి చేయడంలో విఫలమయ్యారు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ అజేయ సెంచరీకి తోడు దిగ్గజ ద్వయం రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ అర్ధసెంచరీలతో మరో పది ఓవర్లు ఉండగానే మ్యాచ్‌తో పాటు సిరీస్‌ను ఖాతాలో వేసుకుంది. సఫారీ బౌలర్లను చెడుగుడు ఆడుకుంటూ జైస్వాల్, రోహిత్, కోహ్లీ పరుగుల వరద పారించారు.

విశాఖపట్నం: దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 2-1తో కైవసం చేసుకుంది. శనివారం జరిగిన మూడో వన్డేలో టీమ్‌ఇండియా 9 వికెట్ల తేడాతో(61 బంతులు మిగిలుండగానే) భారీ విజయం సాధించింది. తద్వారా సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. సఫారీలు నిర్దేశించిన 271 పరుగుల లక్ష్యాన్ని టీమ్‌ఇండియా 39.5 ఓవర్లలో 271/1 స్కోరు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(121 బంతుల్లో 116 నాటౌట్, 12 ఫోర్లు, 2సిక్సులు) తొలి వన్డే సెంచరీకి తోడు రోహిత్‌శర్మ(73 బంతుల్లో 75, 7ఫోర్లు, 3సిక్సులు), విరాట్‌కోహ్లీ(45 బంతుల్లో 65 నాటౌట్, 6ఫోర్లు, 3సిక్సులు) అర్ధసెంచరీలతో విజృంభించారు. ఈ ముగ్గురి బ్యాటింగ్ జోరుతో సఫారీ బౌలర్లు చేష్టలుడిగిపోయారు. బౌలర్లను ఏమాత్రం లెక్కచేయకుండా టీమ్‌ఇండియా టాపార్డర్ బ్యాటర్లు జట్టుకు అలవోక విజయాన్నందించారు. కేశవ్ మహారాజ్‌కు ఏకైక వికెట్ దక్కింది. అంతకుముందు క్వింటన్ డికాక్(89 బంతుల్లో 106, 8ఫోర్లు, 6సిక్సులు) సెంచరీతో దక్షిణాఫ్రికా 47.5 ఓవర్లలో 270 పరుగులు చేసింది. 114 పరుగులకు రెండు వికెట్లతో



మెరుగ్గా కనిపించిన దక్షిణాఫ్రికా..ప్రసిద్ధ్(4/66), కుల్దీప్‌యాదవ్(4/41) ధాటికి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. జైస్వాల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కగా, కోహ్లీకి 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' కైవసం చేసుకున్నాడు.

**జైస్వాల్ జోరు:**

సఫారీలు నిర్దేశించిన లక్ష్యఛేదన కోసం బరిలోకి దిగిన టీమ్‌ఇండియాకు మెరుగైన శుభారంభం దక్కింది. క్రీజులో నిలదొక్కుకునేందుకు ఓపెనర్లు జైస్వాల్, రోహిత్ సమయం తీసుకున్నారు. ముఖ్యంగా బార్ట్‌మన్ బౌలింగ్‌లో పరుగులు సాధించేందుకు జైస్వాల్ ఇబ్బంది పడ్డాడు. మరోవైపు తన అనుభవాన్ని ఉపయోగించుకుంటూ రోహిత్ ట్రేడ్‌మార్క్ షాట్లతో అలరించాడు. 54 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్న రోహిత్ ఆ తర్వాత తన జోరు పెంచాడు. మరో ఎండ్‌లో జైస్వాల్ 75 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకుని రోహిత్‌కు జతకలిశాడు. సాఫీగా సాగుతున్న ఇన్నింగ్స్‌ను మహారాజ్.. రోహిత్‌ను ఔట్ చేయడం ద్వారా తొలి వికెట్‌కు 155 పరుగుల భాగస్వామ్యాన్ని విడగొట్టాడు. అయితే అర్ధసెంచరీ తర్వాత జైస్వాల్ తన బ్యాట్‌కు పనిచెప్పాడు. కోహ్లీతో కలిసి దూకుడుగా ఆడాడు. ఈ క్రమంలో 111 బంతుల్లో వన్డేల్లో తన తొలి సెంచరీ అందుకుని గెలుపు సంబురాల్లో మునిగిపోయాడు. సిరీస్‌లో సూపర్‌ఫామ్ మీదున్న కోహ్లీ కూడా ఫోర్లు, సిక్స్‌లతో చెలరేగడంతో లక్ష్యం అంతకంతకూ కరిగిపోయింది. వీరిద్దరు కలిసి రెండో వికెట్‌కు అజేయంగా 156 పరుగుల భాగస్వామ్యంతో జట్టుకు భారీ విజయాన్ని కట్టబెట్టారు.

**డికాక్ సెంచరీ వృథా:**

తొలుత బ్యాటింగ్‌కు దిగిన సఫారీలు..డికాక్ సాధికారిక సెంచరీతో పోరాడే స్కోరు అందుకుంది. రికల్టన్(0) వికెట్‌ను ఆదిలోనే కోల్పోయిన దక్షిణాఫ్రికాను డికాక్ ఆదుకున్నాడు. కెప్టెన్ బవుమా(48)తో కలిసి జట్టును గాడిలో పడేశాడు. వీరిద్దరు భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ కీలక పరుగులు జోడించారు. ముఖ్యంగా డికాక్..ప్రసిద్ధ్‌ను లక్ష్యంగా చేసుకుంటూ బౌండరీలతో చెలరేగాడు. ఒకే ఓవర్‌లో 18 పరుగులతో విరుచుకుపడ్డాడు. అయితే బవుమా నిష్క్రమణతో సఫారీల ఇన్నింగ్స్ కుదుపునకు లోనైంది.

ఇదే అదనుగా ప్రసిద్ధ్ చెలరేగడంతో బ్రిట్జె(24), మార్క్మ్(1), డికాక్, బ్రెవిస్(29) వరుసగా వికెట్లు కోల్పోయారు. 114 పరుగులకు రెండు వికెట్లతో మెరుగ్గా కనిపించిన దక్షిణాఫ్రికా 199 పరుగులకు 5 వికెట్లు కోల్పోయింది. ప్రసిద్ధ్ కృష్ణ టాపార్డర్ పనిపడితే..లోయార్డర్‌ను కుల్దీప్ కకావికలు చేశాడు. వచ్చిన బ్యాటర్ వచ్చినట్లు పెవిలియన్ చేరడంతో దక్షిణాఫ్రికా 270 స్కోరుకు పరిమితమైంది.

20 వేల క్లబ్‌లో రోహిత్: రోహిత్‌శర్మ అరుదైన రికార్డు అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లు కలిసి 20 వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఈ ఘనత సాధించిన నాలుగో భారత బ్యాటర్‌గా నిలిచాడు.

సంక్షిప్త స్కోర్లు దక్షిణాఫ్రికా:47.5 ఓవర్లలో 270 నాటౌట్(డికాక్ 106, బవుమా 48, కుల్దీప్ 4/41, ప్రసిద్ధ్ 4/66), భారత్ : 39.5 ఓవర్లలో 271/1(జైస్వాల్ 116 నాటౌట్, రోహిత్ 75, మహారాజ్ 1/44)

## భద్రాచలంలో హరిశ్చంద్ర నాయక్ జోరుగా ప్రచారం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 6 /అక్షరం న్యూస్ :
పంచాయతీ ఎన్నికలు దగ్గరపడుతున్న సందరరేగా ప్రధాన పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేస్తుండగా, టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బాణావత్షెషెషె హరిశ్చంద్ర నాయక్ బరిలో నిలిచారు. అభివ ృద్ధి లక్ష్యాలను సాధించడం, గ్రామంలోని కీలక సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుని ఆయన ప్రజలను ఇంటింటికీ చేరుకుంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రచారంలో హరిశ్చంద్ర నాయక్ స్థానికులను ప్రత్యక్షంగా కలుసుకుని, వారి సమస్యలు, అభివ ృద్ధి అవసరాలను తెలుసుకున్నారు. పల్లెల అభివ ృద్ధి, పారిశుద్ధ్యం, రహదారుల మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టి పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల్లో తనకు వస్తున్న స్పందన ఉత్సాహాన్నిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని ప్రజలను ఉద్దేశిస్తూ "కూటమి సంకల్పం అభివ ృద్ధి. ఫుట్‌బాల్ గుర్తుపై ఓటేసి బాణావత్ హరిశ్చంద్ర నాయక్‌ను ఘన విజయంతో గెలిపించండి" అని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రచారంలో ఫుట్‌బాల్ గుర్తుకు ప్రజల్లో మంచి ఆదరణ కనిపించడంతో కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నెలకొంది.

## భద్రాచలం పంచాయతీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఘన విజయం కాయం

- **టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్ విస్తృత ప్రచారం**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 6 /అక్షరం న్యూస్ : పంచాయతీ ఎన్నికలు దగ్గరపడుతుండగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఈ సందరరేగా కూటమి సర్పంచ్ అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం గోదావరి ఇన్ లో కూటమి పార్టీలైన బిజెపి తెలుగుదేశం జనసేన నాయకుల ప్రెస్ మీట్ నిర్వహించి అభివ ృద్ధి పథకాలు, గ్రామ సమస్యల పరిష్కారంపై తన ప్రణాళికను ప్రజలకు వివరించారు.ఫుట్‌బాల్ గుర్తుపై ఓటేసి కూటమికి బలమైన మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు.కూటమి మద్దతుతో భద్రాచలం సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న బాణావత్ హరిశ్చంద్ర నాయక్, స్థానిక సమస్యల పరిష్కారం, సమగ్ర అభివ ృద్ధికి కట్టుబడి పనిచేస్తారని తెలిపారు.ఫుట్‌బాల్ గుర్తు అభివ ృద్ధికి సంకేతమని చెబుతూ, గ్రామ ప్రజల ఆశీస్సులు, మద్దతు కోరారు. భద్రాచలం పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థి హరిశ్చంద్ర నాయక్, తాగునీరు, రోడ్లు, కాల్వల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కరిస్తారని స్పష్టం చేశారు

## టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 6 /అక్షరం న్యూస్ :
టి ఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, సెక్రెటరీ గగ్గూరి బాలక ృష ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహానుభావులు స్వాతంత్రం సిద్ధించడంలో వారి ప్రాణాలు త్యాగం చేశారని, అటువంటి స్వాతంత్రం సిద్ధించిన భారతదేశానికి దశ దిశ దిక్సూచి చూపించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ప్రతి ఒక్క భారతీయుడు గుర్తించుకోవాల్సిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా కార్యవర్గ సభ్యురాలు భవాని మాట్లాడుతూ భారతదేశమే గాక యావత్తు ప్రపంచం మొత్తం మెచ్చి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి బిఆర్ అంబేద్కర్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మబ్బు ప్రసాద్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మానే రామకృష్ణను అఖండ మెజారిటీతో గెలిపించండి:

- **మానే ప్యానల్ గెలుపు కోరుతూ ఎమ్మెల్సీ తాతా మధు విస్తృత ప్రచారం**
- **15వ వార్డు కూటమి అభ్యర్థి ఊకే. పుష్పలతను ఆదరించండి:**



భద్రాద్రి కొత్తగూడెం ?/భద్రాచలం/ డిసెంబర్ 6/ అక్షరం న్యూస్ : ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు శ్రీ తాతా మధుసూదన్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు. శనివారం 15వ వార్డులో ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ మద్దతుతో బరిలో ఉన్న సిపిఎం జిడిపి బలపరిచిన. బి ఆర్ ఎస్.కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ.ను. లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి మరియు.కూటమి 15వ వార్డు సభ్యురాలు ఊకే. పుష్పలతను. గ్యాస్ పొయ్యి గుర్తు ఓటు వేసి. వీరితో పాటుగా 20 మంది కూటమి వార్డు సభ్యులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు...భద్రాచలంలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోట్ల రూపాయల కాంట్రాక్టర్ అని. మరో పార్టీ నాయకుడు బిజెపి అభ్యర్థి కోట్లకు అధిపతి అని.ఈ నాయకులు కోట్లు ఖర్చుపెట్టి గెలిచిన ప్రజలకు అందుబాటులో ఉండరు అన్నారు...అందుకే భద్రాచలం పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న స్థానికుడు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే సామాన్యుడు ప్రజల కోసం తన ఉద్యోగానికి రాజీనామా చేసి పేద ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చిన భద్రాచలం నియోజకవర్గం లో రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన వ్యక్తి నిస్వార్థపరుడు అందరికీ అందుబాటులో ఉండే. బిఆర్ఎస్ కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణను. గెలిపించండి స్థానిక అభివృద్ధికి, పేదల సంక్షేమానికి కృషి చేస్తారని, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దగలరని ఆయన పూర్తి నమ్మకాన్ని వ్యక్తం చేశారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, భవిష్యత్తులో చేపట్టబోయే ప్రణాళికలను వివరిస్తూ ఓటర్లను ఆకర్షించారు...

### 15వ వార్డు అభ్యర్థి పుష్పలతను గెలిపించండి:

15వ వార్డు సభ్యురాలిగా పోటీ చేస్తున్న ఊకే పుష్పలతను గెలిపించాలని ఈ వార్డు అభివృద్ధికి చేయడానికి ఆమె సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్నారని, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు. వార్డు ప్రజలంతా కలిసికట్టుగా పుష్పలత ని గెలిపించాలని మధు విజ్ఞప్తి చేశారు.?ఈ ప్రచారంలో స్థానిక బి.ఆర్.ఎస్. సిపిఎం జిడిపి కూటమి నాయకులు రావులపల్లి రాంప్రసాద్ సునీల్ ఏజే రమేష్ గడ్డం స్వామి , గుండు శరత్ కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు పర్యటనతో అభ్యర్థుల్లోనూ, కార్యకర్తల్లోనూ కొత్త ఉత్సాహం నిండింది.

## భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు టీజీఎఫ్డీసీ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 6 /అక్షరం న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి ప్రతీక, దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య తెలిపారు.ఈ సందర్భంగా భద్రాచలం అంబేద్కర్ కూడలి వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి టీజీఎఫ్డీసీ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డా. అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు నేటి తరానికి మాత్రమే కాదు, రాబోయే తరాలకు కూడా శాశ్వత మార్గదర్శకం. సామాజిక సమానత్వం, సమానావకాశాలు, చట్టసామ్యంపై ఆయన చూపిన దృక్పథం భారతదేశ ప్రజాస్వామ్యానికి పునాది వంటిది అన్నారు. దేశంలో అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ సాధికారత ద్వారా గౌరవప్రదమైన జీవితం కల్పించడమే అంబేద్కర్ ముఖ్య లక్ష్యమని, ఆయన రచించిన రాజ్యాంగమే ఈరోజు కోట్లాది మందికి రక్షణ కవచంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రత్యేకించి మహిళల హక్కులు, కార్మికులు, రైతులు, పేదల సంక్షేమం కోసం అంబేద్కర్ చూపిన దారిలో నడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నాయకత్వంలో అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తోందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులు, అరణ్యశ్రామికులు, పేదల జీవనోపాధి మెరుగుపడేందుకు టీజీఎఫ్డీసీ ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు.డా. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన బోధనలను ఆచరణలో పెట్టుకొని, సమానత్వం, సోదరభావం, న్యాయం అనే విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని శ్రీ పొదెం వీరయ్య గారు పిలుపునిచ్చారు

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా నివాళులర్పించిన కూటమి అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 6/ అక్షరం న్యూస్ :
రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ భీమ్‌రావు రామ్‌జీ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా, టీడీపీ–జనసేన బలపరుస్తున్న బీజేపీ కూటమి అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్ భద్రాచలం అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"డా. అంబేద్కర్ రాజ్యాంగ ద ృష్టి దేశ ప్రజాస్వామ్యానికి శాశ్వత పునాది. ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా సాధికారత మార్గాలను అనుసరించటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత. ప్రత్యేకించి దళితులు, గిరిజనులు, పేదలు అభివ ృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అంబేద్కర్ భావజాలమే మా కార్యాచరణకు మార్గదర్శకం" అని తెలిపారు.అలాగే భద్రాచలంలో సామాజిక న్యాయం, విద్య, ఉపాధి అవకాశాల పెరుగుదలను లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీజేపీ%--%టీడీపీ%--%జనసేన నాయకులు కుంజా ధర్మా, తాళ్లూరి చిట్టిబాబు, అబ్బినేని శ్రీనివాస్, కుంజా సంతోష్, ముత్యాల శ్రీనివాస్, ములిశెట్టి రాంమోహన్ రావు, నిడదవోలు నాగబాబు, బండి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు శ్రీకాంత్ చారి నేడు సాయి చారి

- **మరో తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిన ఘటన!లి**
- **బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పనిలి**



కరీంనగర్/వీణవంక/డిసెంబర్ 06/అక్షరం న్యూస్:
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం నాడు శ్రీకాంత్ చారి బీసీ రిజర్వేషన్ల అమలు కోసం నేడు సాయి చారి ప్రాణ త్యాగాలు చేశారని బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అన్నారు. ఈ సందరరేగా మీడియాతో హరీష్ వర్మ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగబద్ధ హక్కులు, న్యాయం, సమానత్వం కోసం వరుసగా బలిదానాలు జరుగుతున్నాయి. నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రీకాంత్ చారి తన ప్రాణాలు అర్పించగా%ౠ% నేడు బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధన కోసం సాయి ఈశ్వర్ చారి ప్రాణత్యాగం చేశారు. ఇది ప్రతి బీసీ బిడ్డ ఆవేదనను, వేదనను, ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్న చేదు వాస్తవం.ఈ పరిస్థితుల్లో మరోసారి ప్రజల్లో ఆగ్రహం ఉప్పొంగిపోయింది. కొత్త తెలంగాణ ఉద్యమం నాంది పలికినట్లుగా రాష్ట్రం మొత్తం బీసీ బిడ్డలలో జ్వాలలు రాజేస్తున్నాయి.సాయి ఈశ్వర్ చారి మ ృతి అత్యంత బాధాకరమని, ఈ ఘటన ప్రభుత్వాలు తమ వైఖరిని మార్చుకునేలా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే రాజకీయాలు ఆగాలి. బీసీలకు హక్కుగా రావలసిన 42% శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి.అదేవిధంగా సాయి చారి కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం,కుటుంబ సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కూడా మేము డిమాండ్ చేస్తున్నాం.ఇలాంటి బలిదానాలు పునరావ ృతం కాకుండా%ౠ% బీసీలకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు. అవసరమైతే బీసీ బిడ్డలందరం ఏకమై తెలంగాణ ఉద్యమం తరహాలో మరొక పెద్ద ఉద్యమానికి సిద్ధమవుతామని స్పష్టం చేస్తున్నాం అని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

# సినిమా షూటింగ్ ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..





- **హెలిపాడ్ వద్ద ఆహ్వానం పలికిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు..**

భద్రాద్రి కొత్తగూడెం / పాల్వంచ / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్ –
పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా షూటింగ్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి, క్లాప్ కొట్టి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి కోమటిరెడ్డి కి ఎంపీ ఆర్ఆర్ఆర్ తో కలిసి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు హెలిపాడ్ వద్ద ఆహ్వానం పలికి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని, హీరో పునీత్ శివరాజ్ కుమార్ దంపతులు, నిర్మాత నల్లారి సురేష్ రెడ్డి, దర్శకుడు పరమేష్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య పై పాట సిడి ఆవిష్కరణ



కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 6/అక్షరం న్యూస్:
జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య పై తన అభిమాని నితీష్ పటేల్ పాట రచించి సీడీ రూపంలో శనివారం రోజున ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లయ్య పాట ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ నా జీవితం ప్రజలకే అంకితం అని నాపై అభిమానంతో పాటలు రచించి ఆవిష్కరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తుందని ఆ పథకాలను పేద ప్రజలకు అందించడంలో నా వంతు కృషి చేస్తానని మల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పొనగంటి సురేష్ (జెమిని), డాన్ రమేష్, రవీందర్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



చొప్పదండి /కరీంనగర్, డిసెంబర్ 06 (అక్షరం న్యూస్)
చొప్పదండి లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం 70 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చివర రోజుల్లో జరిగిన ముఖ్య సంఘటనలలో 1956 అక్టోబర్ 14న నాగపూర్ లో లక్షల మంది అనుచరులతో హిందూ మతాన్ని వదిలి బౌద్ధము స్వీకరించారని నాగపూర్ నాగజాతి ప్రజలు జీవించిన భూమి గనుక, వారంతా బౌద్ధులు గనుక,తాను బౌద్ధం స్వీకరించడానికి నాగపూర్ ఎన్నుకున్నానని ఆయన ప్రకటించారని అన్నారు.అంతే గాని, నాగపూర్ లో ఆర్ఎస్ఎస్ వారి ప్రధాన కార్యాలయం ఉంది గనుక వారి ప్రాముఖ్యం తగ్గించడానికి తాను ఆ పట్టణాన్ని ఎన్నుకోలేదని వివరణ ఇచ్చారు. అయితే ఆ తరువాత 52 రోజులకే డిసెంబర్ 6 రోజున అంబేద్కర్ కన్నుమూశారు ఆయన మరణము వెనుక ఒక కుట్ర ఉంది అని ఆయన మరణించిన నాటి నుండి నేటిదాకా ఆరోపణ ఉంది. ఆ ఆరోపణ నిజం కాదని అటు భారత ప్రభుత్వం గాని, ఇటు ఆరోపణలు ఎదుర్కొన వర్గాలు గాని ఆధారాలు, వివరణలు ప్రజల ముందు పెట్టలేదని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కడారి గంగరాజు,మండల ప్రధాన కార్యదర్శి, కళ్లేపెల్లి అరవింద్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి చింటూ, మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దేల్లి శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు కడారి శంకర్,మాచర్ల దినకర్, రిటైడ్ ఉద్యోగులు గొలిపెల్లి మోహన్, కడారీ రాజలింగం, ఎనగంధుల రాజయ్య, భీమ్ రాజ్,కళ్యాణ్, శ్రీనివాస్,చంద్రయ్య,రాజేందర్, ప్రభాకర్,వినయ్,అంబేద్కర్ సంఘం యువకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..

- **ఆయన ఆశయాలను కడదాక కొనసాగిద్దాం.. -మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**



కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 06/అక్షరం న్యూస్:
భారతరత్న, ప్రజాస్వామ్య వాది, న్యాయవేత్త, బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపడానికి కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని కులమతాలకు అతీతంగా రాజ్యాంగం రచించారని, రాజ్యాంగం ప్రజలందరి సొత్తని, ఆయన ప్రజలందరి నాయకుడని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. స్వరాష్ట్రంలో స్వేచ్ఛ వాయువు పీల్చుకుంటున్నామంటే రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ద్వారా రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్ల అన్ని కులాల వారు ఎన్నో పదవులు అధిరోహించారని, ఆయన రచించిన రాజ్యాంగం వల్ల ఈరోజు రిజర్వేషన్లలో ఎన్నో పదవులు అధిరోహించారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగాన్ని గౌరవించి ఆయన అడుగుజాడల్లో నడిచినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అన్నారు. ఆయన ఆశయాలను కడదాకా కొనసాగిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజి రెడ్డి, సినియర్ అసిస్టెంట్లు భాస్కర్ ,వాణి , శ్రీనివాస్ , సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్ ,సదానందం లతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ వర్ధంతి రాజ్యాంగ పీఠిక చదివి నివాళులు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్06:
అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను సమూహంగా చదివి రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రమాణం చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మారుజోడు రాంబాబు,మేకల నరేందర్, గాదే మహేందర్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, కడారి రవి, రఘునాథపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నీలం వనమాలతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులుమహిళలు యువకులు, పాల్గొన్నారు మహిళలు యువకులు పాల్గొన్నారు.





## పెద్దంపల్లిలో గ్రామపంచాయతీ నూతన భవనానికి మోక్షం ఎప్పుడు?

- **కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు,**




కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 06/అక్షరం న్యూస్: జమ్మికుంట మండల పరిధిలోని పెద్దంపల్లి గ్రామపంచాయతీకి దేవుడు వరమిచ్చిన గాని పూజారి అడ్డు చెప్పిన విధంగా 16 లక్షల రూపాయలు గత ప్రభుత్వం మంజూరు చేసి నూతన భవనం నిర్మాణం చేపట్టాలని గతంలో ఉన్న సర్పంచ్ కి ప్రభుత్వం ఆదేశాలు మంజూరు చేసింది. అప్పటి గ్రామ సర్పంచ్ నిర్మాణ పనులను స్థానికంగా ఉండే బిల్డింగ్ కాంట్రాక్టర్ కు భవన నిర్మాణ పనులను అప్పజెప్పారు. కాంటాక్ట్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులను పూర్తి చేయకుండానే మధ్యలోనే ఆపేసి డబ్బులను కాజేసి మధ్యలో వదిలేశాడు. గత 12 సంవత్సరాలుగా పాత గ్రామపంచాయతీ భవనంలోనే గ్రామపంచాయతీ అధికారులు ఎప్పుడు కూలి పోతుందో తెలియక బిక్కుబిక్కుమంటూ ఉద్యోగాలను గ్రామపంచాయతీ విధులను నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ,మండల ఎంపీడీవో లు ప్రత్యేక చొరవ తీసుకొని నిర్మాణం చేపట్టిన సదరు కాంట్రాక్టర్ పై శాఖపరమైన చర్యలు తీసుకొని నిర్మాణం పూర్తి దశలో ఉన్న భవనాన్ని పూర్తిచేసి నూతన భవనంలో విధులు కొనసాగిస్తేనే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని స్థానిక గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## సెంట్రల్ వర్క్ షాప్ లో నూతన పీట్ కమిటీని జిఎం దామోదర్ కి పరిచయం చేసిన గుర్తింపు సంఘం ఎఐటియుసి సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్,బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్ –:
శనివారం ఉదయం కార్పొరేట్ ఏరియా సెంట్రల్ వర్క్ షాప్ లో నూతన పిట్ కమిటీనీ జిఎంకి పరిచయం చేశారు. పిట్ కార్యదర్శిగా ఎ.నరేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులుగా నరసింహ,పల్నాటి ప్రశాంత్,రవి, అడ్వైసర్లుగా కే.రాజేశ్వరరావు, బి.రవీందర్,కొండలింగం, నీ ఎన్నుకున్నట్టు వంగ వెంకట్, రమణమూర్తి,ఒక ప్రకటనలో తెలిపి నియామకపాత్రాన్ని అందజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంకోసం పిట్ కమిటీలు ముఖ్యపాత్ర పోషిస్తాయని ఉత్పత్తి ఉత్పాదక సజావుగా జరగడానికి కార్మిక సంఘ నాయకులు ముఖ్యపాత్ర పోషిస్తారని ఈ సందర్భంగా తెలిపారు,సెంట్రల్ వర్క్ షాప్ లో ఎఐటియుసి పిట్ కార్యదర్శి ఎ.నరేష్ కు మరియు నూతన కమిటీ నాయకులకు ఈ సందర్భంగా సెంట్రల్ వర్క్ షాప్ కార్మికులు శుభాకాంక్షలు తెలియజేశారు,అదేవిధంగా సెంట్రల్ వర్క్ షాప్ లో గుర్తింపు సంఘం పిట్ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక సమస్యలు యాజమాన్యం తో నిరంతరం చర్చిస్తూ పరిష్కరిస్తాం అని పిట్ కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది.సెంట్రల్ వర్క్ షాప్ లో నిస్వార్థంగా పని చేసే కార్యకర్తలకు పిట్ కమిటీలో ముఖ్య బాధ్యతలు అప్పజెప్పి ఉత్సాహంతో పని చేసే యువకులను ఏన్నుకున్నందుకు ఎఐటియుసి నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు,పిట్ కార్యదర్శి ఎ.నరేష్ మాట్లాడుతూ ఎఐటియుసి, అగ్రనాయకత్వానికి, బ్రాంచ్ నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతూ కార్మిక సమస్యల విషయంలో రాజిలేకుండ పోరాడుతానని మేనేజ్మెంట్ మరియు యూనియన్ నాయకుల సహకారంతో ఎలాంటి కార్మికుల సమస్యలు అయిన త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఆర్ బి వి పి వైజ్ఞానిక పోటీలలో వాణి సెకండరీ విద్యార్థుల ప్రతిభ



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 06 అక్షరం న్యూస్:

వాణి సెకండరీ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని వి. జస్వి రాష్ట్రస్థాయి ఆర్ బి వి పి -2025. పోటీలకు ఎంపిక య్యారు. తాను తయారు చేసిన లో కాస్ట్ -డెఫ్ హియరింగ్ ఎయిడ్ వెల్త్ విభాగంలో జిల్లాస్మాయి లో ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఎన్ టి పి సి- జెడ్ పి హెచ్ ఎస్ లో ఈ పోతిలలలో జస్వి ప్రతిభను కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. ప్రియదర్శిని తెలియజేశారు. వచ్చే నెల జరగబోయే రాష్ట్రస్థాయి పోటిలకు జస్వి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ పోతిలలలో ఘనిత విభాగం లో ఎండి. సిద్దిక్ తయారుచేసిన డిజిటల్ డిస్టెన్స్ రేతి క్యులేటర్ కు ద్వితీయ బహుమతి రాష్ట్రజ్ఞలు పోతులకు "జస్సీ" చ-తరుపున శ్రీతను దహిస్తారు. ఈ పోడంతో గణిత ప్రభాక ఎం వో. సిస్టిక్ తయారుచేసిన "డిజిటల్ డిస్టెన్స్ కేతివ్వులేమర్" కు ద్వితీయ బహుమతి పొందాడు ఈ ఇద్దరికీ పాఠశాల వ్యవస్థాతుకులు దాసరి మనోహర్ రెడ్డి మరియు చైర్మన్-ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ వై. ప్రియదర్శిని మరియు పి.ఇ.టి తిరుపపతి అభినంధించారు.

## కృష్ణవేణి" లో ఫుడ్ ఫెస్ట్




రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 06 అక్షరం న్యూస్:

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, బేగంపేట లోని సాయి ప్రగతి విద్యానికేతన్ లో ప్రీ-ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులచే ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థులు వివిధ రకాలైన తిను బండారాలు, స్వీట్స్, తెలంగాణ పిండి వంటలు మరియు చికెన్ బిర్యాని, వెజ్ బిర్యానీలు తీసుకురావడం జరిగింది. ఇట్టి కార్యక్రమం నకు తల్లిదండ్రుల నుండి మంచి ఆదరణ లభించింది. సుమారు 400 మంది పేరెంట్స్ ఈ కార్యక్రమం నకు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ప్రీ-ప్రైమరీ విద్యార్థుల డ్యాన్సులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి పేరెంట్ కి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

- ఎస్సై నరేష్



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్06 :

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన కోమల్ల, కుర్చపల్లి, క%శీ%చనపల్లి, గోవర్ధనగిరి గ్రామాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ఎస్సై డి, నరేష్ అన్నారు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీపడుతున్న అభ్యర్థులతో పాటు గ్రామస్తులు అందరితో సమావేశం అయ్యి, ఎలక్షన్ ప్రచారం నిర్వహించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సోషల్ మీడియాలో ఎటువంటి దూషణలకు, గొడవలకు పాల్పడకుండా ఉండాలని చెప్పి, అందరూ ఓటు హక్కు వినియోగించుకొని పంచాయతీ ఎలక్షన్స్ ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించాలని ప్రజలను కోరడం జరిగింది. ఎలక్షన్స్ జరిగే క్రమంలో ఏమైనా గొడవలు చేసి లాండ్,ఆర్డర్ కి భంగం కలిగిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఉమ్మడి మండలాల్లో అంబేద్కర్ వర్ధంతి నిర్వహణ





మద్నూర్ / డిసెంబర్ 06 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గంలో గ్రామ గ్రామాన రాజకీయ నాయకులు, అంబెడ్కర్ అభిమానులు, విద్యా వేత్తలు, సామాన్య ప్రజలు అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించడం జరిగింది. ఆయా గ్రామాలలో అంబెడ్కర్ వర్ధంతి సందర్బంగా అయన చేసినటువంటి సేవాలు, అయన చూపెట్టినటువంటి మంచి మార్గాలు తదితర విషయాలు తెలియ జెశారు. మద్నూర్ కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు జ్యోతి శివ శంకర్ వాగ్మారె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతి ప్రతి సంవత్సరం డిసెంబర్ 6 న జరుపుకుంటారని తెలిపారు . దీనిని మహాపరినిర్వాణ్ దివస్గా పాటిస్తారు. నివాళులు మరియు స్మరణ: డాక్టర్ అంబేద్కర్ దేశానికి, సమాజానికి చేసిన సేవలు, ఆయన పోరాటాలను ఈ రోజున ప్రజలు గుర్తుచేసుకుని ఘనంగా నివాళులు అర్పిస్తారు. ?సామాజిక న్యాయం, సమానత్వం: అంటరానితనం నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషిని, ఆయన బోధనలను ఈ



రోజున ప్రత్యేకంగా స్మరిస్తారు. నేటికీ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ రోజు ముఖ్యమైనది. ?రాజ్యాంగ రూపశిల్పి: భారతదేశ ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన నాయకత్వం, కృషిని గౌరవించుకుంటారు. చైత్యభూమి: ముంబైలోని చైత్యభూమి వద్ద వేలాది మంది అనుచరులు, ప్రముఖులు హాజరై బాబాసాహెబ్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తారు. మహారాష్ట్రలో ఈ రోజును ప్రభుత్వ సెలవు దినంగా పాటిస్తారు. స్ఫూర్తి: డాక్టర్ అంబేద్కర్ జీవితం కుల, అసమానతల అడ్డంకులను ఛేదించడానికే అంకితం చేయబడింది. ఆయన వారసత్వం తరతరాలకు దృఢత్వానికి, సంస్కరణలకు స్ఫూర్తినిస్తూనే ఉంది. డాక్టర్ అంబేద్కర్ తన జీవిత చరమాంకంలో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. బౌద్ధమతంలో 'నిర్వాణం' లేదా 'మహాపరినిర్వాణం' అంటే మరణం తర్వాత మోక్షం పొందడం. అందుకే ఆయన వర్ధంతిని మహాపరినిర్వాణ్ దివస్ అని పిలుస్తారు.

# నామినేషన్ల పర్వం ముగియడంతో మొదలైన బుజ్జగింపులు

ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 06(అక్షరం న్యూస్)

సర్పంచ్, వార్డ్ మెంబర్ల నామినేషన్ల పర్వం ముగియడంతో ఎన్నికల రాజకీయం కొత్త మలుపు తీసుకుంది. పోలింగ్‌కు ముందుగానే బరిలో నిలిచిన అభ్యర్థులను ఉపసంహరించుకోవాలని కోరుతూ ప్రధాన పార్టీల నాయకులు, స్థానిక పెద్దలు బుజ్జగింపుల పర్వాన్ని మొదలుపెట్టారు. ముఖ్యంగా తీవ్ర పోటీ ఉన్న స్థానాల్లో పట్టుదలకు పోయే అభ్యర్థులను ఒప్పించడం పై నేతలు దృష్టి సారించారు. మూడో విడత ఎన్నికలు నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. దీంతో ఈ నెల 9న విత్ డ్రా లు ఉండడంతో బరిలో ఉన్న సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులు పోటీదారులను విత్డ్రాల్ చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఓదెల మండలంలో మొత్తం 22 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి మండలంలో 6 క్లస్టర్ల వారిగా విభజించారు. కొలనూరు క్లస్టర్లో 35 సర్పంచ్ 114 వార్డు సభ్యులు కనగర్తి 29 సర్పంచ్ 115 వార్డు సభ్యులు. పోత్కపల్లి 22 సర్పంచ్ 96 వార్డు సభ్యులు ఓదెల. 28 సర్పంచ్ 80 వార్డు సభ్యులు. కోమిర 23 సర్పంచ్ 78 వార్డు సభ్యులు. బాయమ్మపల్లి 20 సర్పంచ్. 71 వార్డు సభ్యులు నామినేషన్ వేశారు 22 గ్రామాలలో మొత్తం సర్పంచ్ పదవుల కోసం 156 నామినేషన్లు దాఖలయ్యాయి. అదే విధంగా, వార్డ్ మెంబర్ స్థానాలకు 554 నామినేషన్లు దాఖలు కావడం, జరిగింది ఈ ఎన్నికలపై




నామినేషన్ వేసిన కొందరు అభ్యర్థులకు భవిష్యత్తులో మరో పదవి ఇస్తామని లేదా తదుపరి ఎన్నికల్లో మద్దతు ఇస్తామని హామీలు ఇస్తున్నారు. అత్యంత మొండిగా గెలుపు అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్న అభ్యర్థులు తమ పోటీ నుంచి తప్పుకోవడానికి ఎంతో కొంత నగదు లేదా ఇతర ప్రయోజనాలను ఇచ్చి పోటీ నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరం

స్థానికుల్లో ఉన్న ఆసక్తిని స్పష్టం చేస్తోంది. ఊహించిన దానికంటే ఎక్కువ మంది స్వతంత్ర అభ్యర్థులు రంగంలోకి దిగడంతో ప్రధాన ప్యానెళ్లకు మద్దతు ఇచ్చే అభ్యర్థుల గెలుపు పై ప్రభావం పడే అవకాశం ఏర్పడింది.

### సామదాన బేధోపాయాలు..

నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈనెల తొమ్మిదిన ఉండడంతో తమ పోటీదారులను పోటీ నుంచి విరమించుకునేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, అలాగే బలమైన స్వతంత్ర అభ్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా

చేశారు. ఇది కేవలం సర్పంచ్ స్థానాలకే కాకుండా, కీలకమైన వార్డుల్లో కూడా ఈ 'డబ్బు ఆఫర్' రాజకీయం నడుస్తోంది. కొన్నిచోట్ల ప్యానల్ అభ్యర్థులకు మద్దతుగా కుటుంబ సభ్యులు, కుల పెద్దల ద్వారా ఒత్తిడి చేయిస్తున్నారు. "మనవాళ్లకు మద్దతు ఇద్దాం" అంటూ సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ?మొత్తంగా, ఉపసంహరణ గడువు ముగిసే వరకు ఈ బుజ్జగింపులు, చర్చలు, బేరసారాల ప్రక్రియ జోరుగా కొనసాగే అవకాశం ఉంది. పోటీ తీవ్రతను బట్టి చివరి నిమిషంలో ఎవరు బరిలో ఉంటారు. ఎవరు తప్పుకుంటారు. అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది

# బహుజనులకు రాజ్యాధికారం దక్కేవరకు పోరాడుతాం

- **జైభీమ్ రావ్ భారత్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు**
- **రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ :యెర్రా కామేష్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 06/ అక్షరం న్యూస్ : బహుజనులకు రాజ్యాధికారం దక్కేవరకు పోరాడుతామని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జె.బి. పి) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కామేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమసమాజ స్థాపకుడు, బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత,.అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్త, న్యాయకోవిదుడని అంటరానితనం,.కుల వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు..భారత రాజ్యాంగానికి ముందు మనువాద సమాజంలో స్వేచ్ఛగా మంచినీళ్లు కూడా తాగే పరిస్థితి లేని, మనుషులుగా గుర్తింపు లేని వర్గాల ప్రజలను రాజ్యాధికారం వైపు నడిపించడం కోసం, ఉన్నతమైన పదవులలో ఉంచడం కోసం తాను నిలువునా కొవ్వొత్తిలా కరుగుతూ అణగారిన వర్గాల వారిని అధికారంలో ఉంచడం కోసం ఓటు హక్కును సాధించి మన విలువను పెంచిన మహా దేవుడు అన్నారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం ఈదేశ ప్రజలకు రక్షక కవచమని, రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలు సాధించడం, ఆయన ఆలోచన విధానాన్ని అందరికీ తెలియజేయడం ద్వారా సమాజంలో మార్పును తేవడం మన కర్తవ్యమన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోతు వీరు నాయక్, కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులు నాగుల రవికుమార్, వినయ్, గజ్జెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి లో 100 శాతం ఉత్తీర్ణకు ఆ ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి

- **స్టడీ అవర్ లో పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు పి.చంద్రశేఖర్**



కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 06/అక్షరం న్యూస్:

జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో ప్రభుత్వ ఆదేశానుసారం సాయంత్రం వేళ 4:15 నుండి 5:15 వరకు రోజు వారిగా ఈ స్టడీ అవర్ కొనసాగుతుంది. ఇందులో భాగంగా శనివారం రోజున ఆంగ్లం (సబ్జెక్టు) స్టడీ అవర్ కొనసాగింది. పాఠశాల ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్

పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణతకు పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అహర్నిశలు శ్రమ పడుతున్నారని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటల 15 నిమిషాల నుండి 5 గంటల పదిహేను నిమిషాల వరకు కొనసాగే ఈ స్టడీ అవర్ రోజువారి సబ్జెక్టుల వారిగా కొనసాగుతుంది. విద్యార్థినీ, విద్యార్థులు స్టడీ అవర్ లో చురుకుగా పాల్గొని విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరచడం గమనార్హం. పట్టుదలతో విద్యార్థులు పఠనం కొనసాగిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ స్టడీ అవర్ లో పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు పి. చంద్రశేఖర్ తో పాటు ఉపాధ్యాయినిలు కె.జ్యోతి, కె.లక్ష్మి, రాం.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి

- **ఘన నివాళులు అర్పించిన ఎస్సీ ఎస్టీ తపాల ఉద్యోగులు**



కరీంనగర్/హుజురాబాద్/డిసెంబర్ 06/అక్షరం న్యూస్:

అఖిల భారత ఎస్సీ ఎస్టీ తపాలా ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో హుజురాబాద్ హెడ్ పోస్ట్ ఆఫీస్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోస్ట్ మాస్టర్ సిఎచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచ మేధావి అంబేద్కర్ సేవలను కొనియాడుతూ, దేశా ప్రజలందరి కి ఓటూ హక్కు ను, రాజ్యాంగాన్ని తయారు చేశారన్నారు.ఉద్యోగుల కు పని వేళలు, కరువు భత్యం, మహిళ లకు జీతం తో కూడిన ప్రసూతి సెలవులను కల్పించారాన్నారు. దేశ సమగ్రత కోసం పరితమించారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ అద్యక్షులు బి తిరుపతి నాయక్, కార్యదర్శి ఎం శ్రీనివాస్, పోస్టల్ స్టాఫ్ ఎం రవి, బి రాజ్ కుమార్, ఎం శారద, బి లక్ష్మన్ నాయక్, అనిల్ కుమార్, శివమ్ సింగ్, హరీష్,సత్యం,సతీష్, స్వామీ,అపూర్వ, శివాజీ,రాజేష్ లు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి

- **రాజ్యాంగ నిర్మాత సేవలు చిరస్మరణీయం: కాపు సీతాలక్ష్మిలి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 06/ అక్షరం న్యూస్: అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు చేశారని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. శనివారం కొత్తగూడెం టౌన్ రామవరంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. నేడు భారతీయులు అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రాలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే లభించాయని గుర్తు చేశారు. విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ వల్లనే సాధ్యమైందని పేర్కొన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి అంబేద్కర్ సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తోగరు రాజశేఖర్, పురుషోత్తం, గురుమూర్తి, బషీర్, బాచి, పితాని సత్యనారాయణ, రాజేష్, సురేష్, షణ్ముఖ సాయి, అమన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కారుణ్య నియామకాలు రద్దుకు కుట్ర చేస్తుంది

## టిజీబికెఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్






- **అనారోగ్యంతో మెడికల్ బోర్డుకు వెళ్లే కార్మికులను వెంటనే అన్‌ఫిట్ చేయాలి - కొప్పుల**

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి మెడికల్ బోర్డు తీరుపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్ జి.1 జిఎం ఆఫీస్ ముందు ఒకరోజు నిరసన దీక్ష శనివారం జరిగింది.నిరసన దీక్ష లో పాల్గొని కార్మికులకు మాజీ మంత్రి వర్యులు, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూకారుణ్య నియామకాలు రద్దు చేసే కుట్ర జరుగుతోంది గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కారుణ్య నియామకాలు జరుగకుండా, ఈ యాజమాన్యం మొండికేస్తుంది9 నెలల నుంచి మెడికల్ బోర్డు పెట్టలేదు, మొక్కుబడిగా పెట్టిన రెండు మెడికల్ బోర్డులు వాటిలో కేవలం ఈ బోర్డు ఉన్నదని చూపించు కోడానికి నిర్వహించారు అంతేకాని, కార్మికులకు ఎలాంటి న్యాయం జరుగుతుందిఎందుకంటే ఇప్పటికే నడువలేని స్థితిలో ఉన్నారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు, కనీసం వాళ్ళ సొంత పనులుకేసీఆర్ పదేండ్ల పాలనలో అడగకుండానే సింగరేణి కార్మికులకు హక్కులను కల్పించి, గౌరవించారు. కానీ కాంగ్రెస్ సర్కార్ అన్యాయం చేస్తున్నది..!బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్నప్పుడు 80% సింగరేణి కార్మిక వర్గానికి కారుణ్య నియామకం కింద ఇన్వాల్యుడేషన్ చేయడం జరిగింది..!

### మెడికల్ బోర్డుకు వెళ్లే కార్మికులను వెంటనే అన్‌ఫిట్ చేయాలి

ఈ 2 సంవత్సరాల కాలంలో 6 బోర్డులు మాత్రమే నిర్వహించి అందులో ఒక బోర్డు రిఫరల్ ఫర్ హైయర్ సెంటర్ వారికి నిర్వహించి 8 నెలలు పైబడి అన్ఫిట్ లో ఉంచబడిన కార్మికులను 55 మందిలో ఐదుగురు మాత్రమే అన్ఫిట్ చేయడం అన్యాయం..!గుండె జబ్బులు పెరాల్సిస్ మరియు మూత్రపిండ వ్యాధులు లాంటి దీర్ఘకాల వ్యాధులతో 15 నెలల పైబడి అన్ఫిట్ లో ఉన్న కార్మికులను నవంబర్ నెలలో 123 బోర్డుకు పిలిచి 23 మందిని మాత్రమే అన్ఫిట్ చేయడం దుర్మార్గం..!తీవ్ర దీర్ఘ కాయలకు వ్యాధులతో నడవలేని స్థితిలో మరియు కదలలేని స్థితిలోఉన్నకార్మికులను ఫిట్ చేయడం మరియు ఫిట్ ఫర్ సర్ఫేస్ ఇవ్వడం అన్యాయం.!2023-24లో సింగరేణి వాస్తవ లాభాల్లో కేవలం 16 శాతం వాటా ఇచ్చి మోసం చేసిందని, అభివృద్ధి పేరిట రూ.2289 కోట్లు పక్కనబెట్టింది.!కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయించాల, అలవెన్స్‌లపై ఆదాయ పన్నును యాజమాన్యమే భరించాలి.టిజిబికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూసింగరేణి లో మెడికల్ బోర్డును పునరుద్ధరించాలినెలకు 2 బోర్డును నిర్వహించి అనారోగ్యంతో ఉన్న కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలిజులై, మరియు నవంబర్ నెలలో నిర్వహించిన బోర్డు లలో అనారోగ్యంతో ఉండి డ్యూటీలు చేయలేని పరిస్థితిలో ఉన్నవారికి రీ మెడికల్ నిర్వహించాలి..ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధుకర్, వ్యాళ్ళ హరీష్ రెడ్డి, కౌశిక్ హరి, సురెందర్ రెడ్డి, కాపు కృష్ణ, మాధాసు రాంమూర్తి, నూనె కొమురయ్య, పర్లపెల్లి రవి, వద్దెపల్లి శంకర్, నాగెల్లి సాంబయ్య, బడికెల సంపత్, మేడిపల్లి సంపత్, బండి రమేష్, ఐలి శ్రీనివాస్, నాగెల్లి శంకర్, చెల్పూరి సతీష్, మంగి లాల్, సంపత్ రెడ్డి, జాహిద్ పాష, ప్రభాకర్ రెడ్డి పొలాడి శ్రీనివాస్ రావు, ఐ. సత్యం, అబ్బు శ్రీనివాస్ రెడ్డి చల్ల రవింధర్, అన్వేష్ రెడ్డి, పొగాకు రమేష్, బొడ్డు రమేష్ పెద్ద ఎత్తున టీబీజీకేఎస్ శ్రేణులు మరియు వివిధ ఏరియా నుండి సింగరేణి బొగ్గు గని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .





# మోడల్ స్కూల్లో కీచక ఉపాధ్యాయుని సస్పెన్షన్



జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్06 : మండలంలోని వెల్ది గ్రామంలో గల మోడల్ స్కూల్లో 9,10 తరగతులకు సాంఘిక శాస్త్రం, ఇంటర్ విద్యార్థులకు సివిక్స్ బోధిస్తూ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న కిచక ఉపాధ్యాయున్ని శనివారం పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జయ శ్రీ సస్పెండ్ చేసినట్లు తెలుస్తుంది. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం...... గతంలో కొడకండ్ల మోడల్ స్కూల్ లో పనిచేసిన తొండ రామకృష్ణ అనే వ్యక్తి వెల్ది మోడల్ స్కూల్లో గత సంవత్సరం క్రితం ఔట్సో ర్సింగ్ విధానంలో అవర్స్ బేసిడ్ టీచర్గా చేరి 9వ తరగతిలో సాంఘిక శాస్త్రం, ఇంటర్లో సివిక్స్ బోదిస్తున్నాడు.ఈ క్రమంలో గత కొంత కాలంగా రామకృష్ణ అనే ఉపాధ్యాయుడు 9వ తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థి నుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తు న్నాడు.అతని ఎంతకు మారక పోవడంతో గత రెండు నెలల క్రితం కొంతమంది తొమ్మిదవ తరగతి విద్యార్థినులు ప్రిన్సిపల్ కు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తుంది.పాఠశాల యాజ మాన్యం నిర్లక్ష్యం కారణంగా అతనిలో మార్పు రాక పోగా విద్యార్థినిల పట్ల అతని ప్రవర్తన లను ఇబ్బందులకు గురి చేస్తూ అసభ్యంగా ప్రవర్తించే వాడని వారు తెలిపారు.అతని తీరు పట్ల కొంత మంది విద్యార్థులు టీచర్లకు చెప్పిన కూడా పట్టించుకోకపోవడంతో అతని ఆగడాలకు అంతే లేకుండా పోయింది.దీంతో ఈ మధ్య 8వ తరగతి చదువుతున్న అమ్మాయి పట్ల ఆ కీచక ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమె వెళ్లి అందులోనే 9వ తరగతి చదువుతున్న వల్ల బావకు విషయం తెలియజేసింది.దింతో అతని ప్రవర్తన వల్ల విసిగిపోయి న కొంతమంది విద్యార్థినిలు అంతా కలిసి పాఠశాలలో అ కిచక ఉపాధ్యాయుని తీరు పట్ల తల్లిదండ్రులకు విషయాన్ని చెప్పడం జరిగింది.దీంతో శనివారం ఉదయం విద్యార్థినుల తల్లిదండ్రులు,ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం జిల్లా నాయ కులు,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు అంతా కలిసి పాఠశాలకు చేరుకొని విద్యార్థి సంఘాలు ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ కీచక ఉపాధ్యా యుని బయటకి పిలవాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు విద్యార్థులు ఫిర్యాదు చేసిన ఎందుకు అతనిపై చర్యలు తీసుకోలేదని మండి పడ్డారు. విషయం తెలుసుకున్న ఆ కీచక ఉపాధ్యాయుడు పాఠశాలలోనే తలదాచుకోవడం జరిగింది. పరిస్థితి అదుపు తప్పుతుందని గ్రహించిన పాఠశాల ప్రిన్సిపల్ 100 డయల్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని శాంతింప చేశారు. విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యా యున్ని వెంటనే విధులనుంచి తొలగించాలని విద్యార్థినుల తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తూ రాతపూర్వకంగా ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.దీంతో పాఠశాల ప్రిన్సిపల్ జయశ్రీ వెంటనే ఆ కీచక ఉపాధ్యాయున్ని విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు వారు తెలిపారు.ఈ మధ్య కాలంలో కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలకు మద్యం సేవించి వస్తున్నట్టు తెలుస్తుంది.అంతే కాకుండా ఇలా విద్యార్థినుల పట్ల ఇంకా కొంతమంది కూడా అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్టు సమాచారం. ఆ కీచక ఉపాధ్యాయుల గురించి చెబితే తమ పరువు ఎక్కడ పోతుందో అని విద్యార్థినులు లో లోపల ఆవేదన చెందుతున్నట్టు సమాచారం తెలుస్తుంది.ఇప్పటి కైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు మోడల్ స్కూల్ పై ప్రత్యేక దృష్టి సారించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థినిల తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాలు, మండల ప్రజలు కోరుతున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609